తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
25 ఫిబ్రవరి 2025
సంపుటి : 244
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

- మార్చి 3న నోటిఫికేషన్, 20న ఎన్నికలు
- మార్చి 10 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం
- మార్చి 20న పోలింగ్, ఓట్ల లెక్కింపు

హైదరాబాద్,తరంగాలు
తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. తెలంగాణలో ఐదుగురి ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. మార్చి 29 నాటికి ఐదుగురి ఎమ్మెల్సీల పదవీకాలం -మిగతా 2 లో






## మానసిక క్షోభలో రాష్ట్ర ఉద్యోగులు

- రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించలేని దుస్థితి
- ఫీజు రియంబర్స్‌మెంట్‌లో పూర్తి వివక్ష
- 14నెలల మీ పాలనలో ఏ వర్గం సంతృప్తిగా లేదు
- ఇదంతా వదిలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతారు
- సీఎం రేవంత్ రెడ్డికీ లేఖ రాసిని కిషన్ రెడ్డి


హైదరాబాద్,తరంగాలు
రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించకుండా ఉద్యోగులను మానసిక క్షోభకు గురిచేయడం ఎంతవరకు న్యాయమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో 14 నెలల -మిగతా 2లో



## భారత్ మాటలే కాదు.. చేతల్లో చూపిస్తున్నాం

- వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశం
- బ్యాంక్ వ్యాఖ్యలను గుర్తు చేసిన ప్రధాని
- గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ

భోపాల్ ,తరంగాలు
భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగు తోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతోన్న గ్లోబల్ -మిగతా 2 లో



## ఎస్సీ వర్గీకరణలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

### కేసీఆర్ అప్పులకుప్ప చేసి వెళ్లారు

- తెలంగాణ పనుల్లో మోకాలడ్డుతున్న బీజేపీ
- కేసీఆర్ అరెస్ట్ కాకుండా అడ్డుకుంటున్నారు
- ఎమ్మెల్సీ ప్రచారంలో సీఎం రేవంత్ విమర్శలు

కరీంనగర్,తరంగాలు
ఎస్సీ వర్గీకరణ అంశంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా -మిగతా 2 లో




## ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి

- ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలి
- నీటి పంపకాలపై కేఆర్ఎంబీ వెల్లడి
- కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం

హైదరాబాద్,తరంగాలు
కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం జరిగింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నీటి వాటాలపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాన్ని -మిగతా 2 లో



## చేసిన అభివృద్ధిని విస్మరించి విమర్శలా..?

- కేసీఆర్‌పై బురదజల్లడమే కాంగ్రెస్ పనా
- తెలంగాణ విముక్తి తరహాలో కాంగ్రెస్ విముక్తి
- కేసీఆర్ ఎత్తిన పిడికిలితోనే ఇది సాధ్యం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వెల్లడి

నిజామాబాద్,తరంగాలు
తెలంగాణకు విముక్తి దక్కినట్లే కాంగ్రెస్ పాలన నుంచి ముక్తి కలగాల్సి ఉందని బిఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత అభిప్రాయపడ్డారు. కేవలం ఏడాది -మిగతా 2 లో



## ఇందిరమ్మ రాజ్యంలో ప్రాణాలకు విలువ లేదు

- ఒక పక్క ప్రమాదం జరిగితే... ఎన్నికల ప్రచారానికి సీఎం రేవంత్ : కేటీఆర్

హైదరాబాద్,తరంగాలు
ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు, కూలీల ప్రాణాలకు విలువ లేదని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లు.. ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి, గ్రాడ్యూయేట్స్‌కు గాలం వేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారని కేటీఆర్ విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ -మిగతా 2 లో

## బయటకు తెచ్చేందుకు 9 టీమ్స్ రంగంలోకి

- 8 మందిని గుర్తించే ప్రక్రియ వేగవంతం
- ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ తో పాటు నేవీ, ఆర్మీ రంగంలోకి
- 'ఆక్వా ఐ' పరికరాన్ని పంపించిన నేవీ
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- నాలుగైదు అడుగుల మేర బురద, నీరు చేరిక
- పరిస్థితిపై సీఎం రేవంత్ ఆరా

నాగర్ కర్నూలు,తరంగాలు
శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం లోపల చిక్కుకున్న 8 మందిని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేశారు. లోపల చిక్కుకున్న వారిని గుర్తించేందుకు నేవీ టీమ్ "ఆక్వా ఐ" పరికరాన్ని టన్నెల్ లోపలికి పంపించింది. గత మూడు రోజులుగా -మిగతా 2 లో



## పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన మోడీ



హైదరాబాద్ తరంగాలు
రైతులకు పెట్టుబడి సాయం కింద కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం-కిసాన్ నిధులు సోమవారం జమ అయ్యాయి. పీఎం కిసాన్ యోజన కింద 19వ విడత నిధులను నిన్న ప్రధాన -మిగతా 2 లో

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

(మొదటి తరువాయి)

ముగియనుంది. తెలంగాణలో పదవీకాలం ముగిసే వారిలో సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హాసన్ ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, సత్యవతి రాథోడ్?లు బీఆర్?ఎస్? నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎగ్గె మల్లేశం మాత్రం కొద్ది నెలల క్రితమే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. మీర్జా సహన్ ఎమ్?ఐఎమ్? నుంచి ఎమ్మెల్సీలుగా ఉన్నారు. తాజా రాజకీయ పరిణామాలు, ఎమ్మెల్యేల సంఖ్య బలాన్ని పరిశీలిస్తే ఈ ఎన్నికల్లో నాలుగు సీట్లను అధికార కాంగ్రెస్, ఒక స్థానాన్ని ప్రతిపక్ష బీఆర్ఎస్ దక్కించుకునే అవకాశం ఉంది. తెలంగాణలోనూ ఐదుగురు ఎమ్మెల్సీలు పదవీ కాలం ముగుస్తోంది. మహమ్మూద్ ఆలీ, సత్యావతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, యగ్గే మల్లేశం, మీర్జా రియాజుల్ హస్సేన్ పదవీ కాలం మార్చి 29తో ముగియనుంది. వీరిలో నలుగురు బీఆర్ఎస్ కు చెందిన వారు.. ఒకరు మజ్లిస్ కు చెందిన వారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు దక్కనున్నాయి. ప్రస్తుతం అసెంబ్లీలో బలా బలాల ఆధారంగా కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాలను గెలుచుకునే అవకాశం ఉంది. ఒక సీటును మజ్లిస్ సాయంతో గెలుచుకోవచ్చు. అంటే బీఆర్ఎస్ ఒక్క సీటు లభిస్తుంది. పది మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించడం ఆ పార్టీకి మైనస్. మజ్లిస్ కు కాంగ్రెస్ పార్టీ ఓ సీటు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. అద్దంకి దయాకర్ , జీవన్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, నీలం మధు ముదిరాజ్, బస్వరాజ్ సారయ్య పేర్లు ప్రచారంలో ఉన్నాయి. బీఆర్ఎస్ తరపున ఎవరికి చాన్సిస్తారన్న దానిపై ఇంకా ఆ పార్టీలో ఎలాంటి చర్చ జరగడం లేదు. కేసీఆర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు కూటమికే దక్కనున్నాయి. యనమల, జంగా కృష్ణమూర్తి , డి.రామారావు, పి.అశోక్‌బాబు, తిరుమలనాయుడు పదవీకాలం మ్నుగుస్తోంది. వీరిలో ఒక్క జంగా కృష్ణమూర్తి తప్ప అందరూ టీడీపీకి చెందిన వారే. అయితే జంగా కృష్ణమూర్తి కూడా ఎన్నికలకు ముందు టీడీపీలో చేరారు. ఐదుగురు తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్సీల పదవి కాలం ముగుస్తోంది. ఇప్పుడు ఐదు ఎమ్మెల్సీ సీట్లు కూటమికే దక్కనున్నాయి.

# ఎస్సీ వర్గీకరణలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

(మొదటి తరువాయి)

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా దిగజారిందో వివరించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను కేసీఆర్ పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అప్పుల వల్ల రాష్ట్రం ప్రతినెలా రూ.600 కోట్ల వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి తేదీన వేతనాలు ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా, కొత్త నోటిఫికేషన్లు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. ఆయన పాలనలో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఏ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో నోటిఫికేషన్ల హామీలు ఇచ్చినా, అధికారంలో ఉన్నప్పుడు వాటిని అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేసినట్లేనని ఆయన అభిప్రాయపడ్డారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్,మంచిర్యాలలో మాట్లాడిన సీఎం.. పీఎం మోదీ హైదరాబాద్ వచ్చి మందకృష్ణ మాదిగను కౌగిలించుకుంటారని, కానీ వర్గీకరణ మాత్రం చేయరని విమర్శించారు. తాము వర్గీకరణపై అసెంబ్లీ తీర్మానం చేసి ఆమోదింపజేశామని గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రోకు అనుమతి రాకుండా కేంద్రంపై కిషన్ రెడ్డి ఒత్తిడి తెచ్చారని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు నిధులు రాకుండా అడ్డుకున్నారు, నాకు క్రెడిట్ వస్తదని తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. సట్టభద్రులు అండగా నిలబదండి.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తానని సిఎం అన్నారు. కేటీఆర్ ను అరెస్టు చేయకుండా బీజేపీ అడ్డుకుంటోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీఆర్ఎస్ ను బీజేపీ బ్లాక్ మెయిల్ చేస్తోందన్నారు. కేటీఆర్ అరెస్టు కాకుండా చూస్తున్నందుకు బీజేపీకి బీఆర్ఎస్ సహకరిస్తోంది. కార్ రేసులో కేటీఆర్ ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదు.. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును ఎప్పుడు విదేశాల నుండి రప్పిస్తారు. బండి సంజయ్ శాఖ పనే కదా ఇది..? సారు రాగానే బొక్కలో వేస్తాం.. వారితో చీకటి ఒప్పందాలు చేసుకుని కాపాడుతున్నారు. ఉూగితాలు ఇచ్చి డ్రామాలు చేస్తున్నారని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం ఏడాది వ్యవధిలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, ఇందులో 11,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కూడా చేపట్టామని వెల్లడించారు. అంతేకాదు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా పూర్తిస్థాయిలో సేవా నిధులు అందించలేని స్థితికి రాష్ట్రాన్ని కేసీఆర్ ప్రభుత్వం నెట్టివేసిందని విమర్శించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రూ.8 వేల కోట్ల పెండింగ్ బకాయిలు ఉండగా, తమ ప్రభుత్వం వచ్చాక వాటిని చెల్లించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలను నిర్లక్ష్యం చేసిందని, దీని వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని, పదోన్నతులు, బదిలీలను అమలు చేసినట్లు వివరించారు. రాహుల్ గాంధీ ఆశయాల మేరకు తెలంగాణ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎవరూ చేయలేని సాహసం చేసి, కులగణనను చేపట్టిందని ప్రకటించారు. వందేళ్లుగా జరగని కులగణనను సమర్థవంతంగా నిర్వహించి, సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం పాటుపడుతోందని స్పష్టం చేశారు.

# మానసిక క్షోభలో రాష్ట్ర ఉద్యోగులు

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ పాలన అసంతృప్తిగా ఉందన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువత, పెన్షనర్లు, కళాశాలల యాజమాన్యాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం, నిర్లక్ష్య ధోరణిపట్ల భారతీయ జనతా పార్టీ పక్షాన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నామని కిషన్ రెడ్డి అన్నారు. 14నెలల మీ పాలనలో ఆయా వర్గాలేవీ సంతృప్తిగా లేరనేది నిస్సందేహమని, ఎన్నికల్లో వారికి ఇచ్చిన హామీలను సైతం మీరు ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తున్నారంటూ ఆయన సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. వాళ్లకు దక్కాల్సిన న్యాయమైన హక్కులను కూడా కాలరాస్తున్నారని, ఆఖరుకు ఉద్యోగులకు, పెన్షనర్లకు రొటీన్‌గా అందాల్సిన చెల్లింపులను, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను కూడా చెల్లించకుండా జాప్యం చేస్తూ వారిని తీవ్రమైన మానసిక ఇబ్బందులకు గురిచేయడం దురదృష్టకరమని ఆయన లేఖలో పేర్కొన్నారు. పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ పేరుతో ఉద్యోగులు, పెన్షనర్లకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించడమనేది ప్రభుత్వ పాలనలో రొటీన్‌గా జరిగే వ్యవహారమన్నారు. కానీ వాటిని కూడా మీరు చెల్లించకపోవడంవల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు రూ.8,200 కోట్లు బకాయి పడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పట్ల మీరు అనుసరిస్తున్న నిర్లక్ష్యానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని, ప్రభుత్వాన్ని నమ్ముకుని నిజాయితీగా పనిచేసే ఉద్యోగుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో, వారికి మీరు ఏ సందేశం ఇవ్వదలచుకున్నారో ఒక్కసారి ఆలోచించండన్నారు. అంతేకాకుండా..'ఇంకా బాధాకరమైన విషయమేమిటంటే గత ఏడాది 2024లో 8 వేల మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారు. ఈ ఏడాది మరో 10వేల మంది రిటైర్ కాబోతున్నరు. వారికి పదవీవిరమణకు సంబంధించిన ప్రయోజనాలను రూ.11 వేల కోట్ల రూపాయలు చెల్లించాలి. నేటి వరకు ఒక్కరికి కూడా చిల్లిగవ్వ కూడా ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. జీతం పైసల నుండి సొంతంగా జీపీఎఫ్‌లో దాచుకున్న సొమ్మును కూడా చెల్లించక పోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిత్యం మంత్రుల పేషీల చుట్టూ, అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. దశాబ్దాల తరబడి ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులకు మీరిచ్చే ప్రతిఫలం ఇదేనా? ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో మీరు వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపూరిత విధానంతో తీరుతో లక్షలాది విద్యార్థులు, వందలాది మంది కళాశాలల యాజమాన్యాలు మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. రాష్ట్రంలో ఇంటర్ నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ వంటి కోర్సులను చదువుతున్న దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారు. కానీ గత బీఆర్ఎస్ పాలకులు గానీ, ప్రస్తుతమున్న మీ ప్రభుత్వం కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోవడంవల్ల దాదాపు రూ.7,500 కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయి. బిల్లుల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యం కారణంగా కాలేజీల నిర్వహణ భారమై రాష్ట్రవ్యాప్తంగా వందలాది కాలేజీలు మూసివేతకు సిద్దంగా ఉన్నాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో కాలేజీలు మూతపడ్డాయి. 90? కాలేజీ యాజమాన్యాలు సిబ్బందికి జీతాలు సకాలంలో ఇవ్వలేని కారణంగా కాలేజీల సిబ్బంది ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. అప్పులు పెరగడంతో ఆయా కాలేజీల నిర్వహణ కూడా భారంగా మారింది. సరైన వేతనాలు చెల్లించలేకపోవడంతో..విద్యా ప్రమాణాలు కూడా దెబ్బతింటున్నాయి.

# బయటకు తెచ్చేందుకు 9 టీమ్స్ రంగంలోకి

(మొదటి తరువాయి)

టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని బయటకు తెచ్చేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల నాలుగైదు అడుగుల మేర బురద, నీరు ఉన్న కారణంగా వారి వద్దకు చేరుకోవడం కష్టంగా మారింది. నాగర్ కర్నూలు జిల్లాలోని దోమలపెంట సమీపంలో SLBC టన్నెల్ లోపల 14వ కిలోమీటర్ వద్ద టన్నెల్ బోరింగ్ మెషిన్ తో వర్క్ చేస్తుంటే ఒక్కసారిగా మూడు మీటర్ల మేర పైకప్పు కూలిపోవడంతో విషాదం నెలకొంది. ఆ సమయంలో దాదాపు 50 మంది ఉండగా.. బోరింగ్ మెషీన్ అవతల వైపున ఉన్న అధికారులు, కార్మికులు మొత్తం 42 మంది రెండు, మూడు కిలోమీటర్లు వరకు పరిగెత్తి.. అక్కడి నుంచి లోకో ట్రైన్ ద్వారా ప్రయాణించి సొరంగం ఎంట్రీ పాయింట్ కు చేరుకుని ప్రాణాలు కాపాడుకున్నారు. టన్నెల్ బోరింగ్ మెషిన్ లోపలి వైపున ఉన్న ప్రాజెక్టు ఇంజినీర్లు, కార్మికులు కలిసి మొత్తం 8 మంది టన్నెల్ లోపల చిక్కుకుపోయారు. వారిని బయటకు తెచ్చేందుకు మొత్తం 9 టీమ్స్ రంగంలోకి దిగాయి. అటు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ తో పాటు నేవీ, ఆర్మీ ఇతర సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. టన్నెల్ లోపల బురద, నీరు పేరుకుపోయిన పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ర్యాట్ హోల్స్ మైనర్స్‌ను రంగంలోకి దింపనుంది. వాస్తవానికి ర్యాట్ హోల్ మైనింగ్ అనేది ప్రమాదకరమైన విధానం కాగా, ఏం చేయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఆ విధానానికి మొగ్గు చూపింది. బొగ్గు గనుల నుండి బొగ్గును వెలికి తీయడంలో ర్యాట్ హోల్ మైనింగ్ టెక్నిక్ వినియోగిస్తారని తెలిసిందే. ర్యాట్ హోల్ టెక్నిక్ ద్వారా బొగ్గు గనుల్లో సన్నని, సమాంతర మార్గం ఏర్పాటు చేసి.. బొగ్గు వరకు చేరుకుని దాన్ని బయటకు తీసేందుకు గుంతలను తవ్వుతారు. ఈ విధానంలో సమస్య ఏంటంటే.. ఆ గుంతలు 4 అడుగుల వెడల్పు ఉండటంతో, ఒకసారి ఒక వ్యక్తి మాత్రమే అందులో నుంచి వెళ్లడానికి సాధ్యపడుతుంది. కార్మికులు గనులలోకి ప్రత్యేక పనిముట్లతో, నిచ్చెనల సాయంతో, మరింత సురక్షితంగా లోపలికి ప్రవేశించి జాగ్రత్తగా పనులు చేపడుతుంటారు. శ్రీశైలం కొండను తవ్వుతున్న బోరింగ్ మెషీన్ అటూఇటూగా ఇలాగే ఉంటుంది. SLBC భూగర్భాన్ని తొలిచేస్తూ, టన్నెల్‌ను నిర్మించడంలో బాహుబలి వంటి ఈ బోరింగ్ మెషీనే కీలకం.

## భారత్ మాటలే కాదు..చేతల్లో చూపిస్తున్నాం

(మొదటి తరువాయి)

ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు. 10,12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15-20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నానని మోదీ మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థ పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కూడా ఈ సమ్మిట్ జరగనుంది. దీనికి 60 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపారరంగ ప్రముఖులు కుమార్ మంగళంబిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ తదితరులు హాజరయ్యారు.ద

## ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి

(మొదటి తరువాయి)

ఏర్పాటు చేశారు. కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో హైదరాబాద్ జలసౌధలో సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శితో బోర్డు ఛైర్మెన్ సమావేశానికి హాజరయ్యారు.ప్పటికే ఏపీ ఎక్కువ నీటిని వినియోగించుకున్నందన్న తెలంగాణ శ్రీశైలం నుంచి ఏపీ నీటి వినియోగాన్ని పూర్తిగా ఆపాలని డిమాండ్ చేసింది. నీటి అవసరాలపై ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలన్న కేఆర్ఎంబీ సాగర్ కింద పంటల దృష్ట్యా నిర్ణయం తీసుకోవాలని కోరింది. ప్రస్తుత ఏడాది కృష్ణా జలాల్లో తెలంగాణకు 131, ఆంధ్రప్రదేశ్ కు 27 టీఎంసీలు మిగిలి ఉన్నాయని ఇటీవల బోర్డు తేల్చింది. ఈ నెల11 వ తేదీ వరకు నాగార్జున సాగర్?లో 510 అడుగుల పైన 63, శ్రీశైలంలో 834 అడుగుల పైన 30 టీఎంసీల నీరు మిగిలి ఉంది. రెండు జలాశయాల్లో నీటి నిల్వలు, జూన్ - జూలై వరకు తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని వివిధ ఔట్ లెట్ల నుంచి నీరు తీసుకునే ప్రణాళిక వివరాలు ఇవ్వాలని రెండు రాష్ట్రాలను ఇప్పటికే బోర్డు కోరింది. అటు ఆంధ్రపదేశ్ ఎక్కువ నీటిని ఉపయోగించుకుంటోందని, తెలంగాణ ప్రభుత్వం బోర్డు కేంద్ర ప్రభుత్వానికి కొన్ని రోజులు క్రితం ఫిర్యాదు చేసింది.ద

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రాణాలకు విలువ లేదు

(మొదటి తరువాయి)

కుప్పకూలి ఎనిమిది మంది ఆచూకీ తెలియని ఈ విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మునిగితేలడం దిగజారుడు రాజకీయమేనని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రికే జరిగిన ఘోర దుర్ఘటనపై సీరియస్‌నెస్ లేకపోతే, ఇక అధికార యంత్రాంగానికి ఎక్కడ ఉంటది, రెస్క్యూ ఆపరేషన్ ఎలా ముందుకు సాగుతదని ప్రశ్నించారు. ఓట్ల వేటలో జిల్లాలకు జిల్లాలు చుట్టి వచ్చేందుకు ముఖ్యమంత్రికి సమయం ఉంది కానీ.. ఒక్కసారి క్షతగాత్రుల ఆర్థనాదాలతో మిన్నంటుతున్న ఎస్ఎల్బీసీ టన్నెల్‌కు వెళ్లే టైమ్ లేదా అని నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ప్రాణాలకు ఇచ్చే విలువ ఇదేనా అంటూ ధ్వజమెత్తారు. ప్రజాపాలన అంటే నోట్ల వేట.. ఓట్ల వేట మాత్రమేనా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఓవైపు సహాయక చర్యలు కొలిక్కి రాకముందే, ఇరుక్కున వారు బతికుండే అవకాశం కనిపించడం లేదని సర్కారు చేతులెత్తేస్తున్న తీరు, మరోవైపు సహాయక చర్యలను పర్యవేక్షించి, బాధితుల కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మరిచి ఎన్నికలే మా తొలి ఎజెండా అనే ముఖ్యమంత్రి, సర్కారుకు కనీస మానవత్వం కూడా లేదా అన్నారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు, ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి గ్రాడ్యుయేట్స్ కు గాలం వేసేందుకు సిద్ధమైన సీఎంను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. సరైన సమయంలో కాంగ్రెస్‌కు కర్రుగాల్చి వాత పెడ్తారని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చేసిన అభివృద్ధిని విస్మరించి విమర్శలా..?

(మొదటి తరువాయి)

కాలంలోనే తెలంగాణ ఆగమయ్యిందని అన్నారు. అభివృద్ధి వెనక్కి పోయిందన్నారు. ఆరు గ్యారెంటీలతో మభ్య పెట్టిన నేతలకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. మళ్లీ తెలంగాణను గాడిలో పెట్టడం కెసిఆర్‌తో మాత్రమే సాధ్యమని అన్నారు. ఇప్పుడు కెసిఆర్ యుద్ధం మొదలు పెట్టారని, ఆయన ఏ పని మొదుల పెట్టినా విజయం సాధించే వరకు వదలరని ఆమె ఆర్ఎన్ఎతో మాట్లాడుతూ అన్నారు. తెలంగాణ పురోగించినట్లే దేశం కూడా ముందుకు సాగాల్సి ఉందన్నారు. మోడీ పదేళ్ల పాలనలో దేశానికి ఒరిగిందేమీ లేదని ఆమె అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేసి గుర్తింపు తీసుకుని వచ్చారని అన్నారు. తెలంగాణ బ్రాండ్ క్రియేట్ చేశారని అన్నారు. కానీ నేటి రేవంత ప్రభుత్వం కేసీఆర్‌పైనా బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల విమర్శలను రానున్న రోజుల్లో పార్టీ కార్యకర్తలే తిప్పికొట్టాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సింహం లాంటిదని ప్రజల గుండెల్లో ఎప్పుడు రారాజుగా నిలుస్తుందన్నారు. ఆనాటి అభివృద్ధి సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ కార్యకర్తలే తీసుకుని వెళ్లాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు.

## పీఎం కిసాన్ నిధుల్ని విడుదల చేసిన మోడీ

(మొదటి తరువాయి)

మంత్రి నరేంద్ర మోడీ విడుదల చేశారు. బీహార్‌లోని భాగల్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో భాగంగా రూ.22 వేల కోట్లకు పైగా నిధులను విడుదల చేశారు. ఈ నిధులతో 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. పీఎం కిసాన్ పథకం కింద ఒక్కో విడత రూ.2 వేల చొప్పున ఏడాదికి మూడు విడతలు మొత్తం రూ.6 వేలు రైతుల ఖాతాల్లో జమ అవుతాయి.

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలి





**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-నీటి విడుదల షెడ్యూల్ పై రైతులకు ముందుగా సమాచారం అందించాలి**

**-రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి24 తరంగాలు ఖమ్మం :**

రైతుల పంట పొలాలకు సాగు నీటి విడుదల సమయంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలో పర్యటించి వ్యవసాయ పొలాల వెంబడి రెండు కిలోమీటర్ల వరకు నడుస్తూ రైతులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...సాగు నీటి విడుదల షెడ్యూల్ ను సంబంధిత ఆయకట్టు రైతులకు ముందుగానే సమాచారం అందించాలని అధికారులకు తెలిపారు.టెయిల్ ఎండ్ విధానంలో సాగునీరు సరఫరా జరగాలని ముందుగా చివరి ఆయకట్టు ప్రాంతాలకు నీరు విడుదల కావాలని అన్నారు.మండలంలో రైతులకు అవసరమైన మేర యూరియా నిలువలు అందుబాటులో ఉన్నాయని,ప్రతి సహకార సంఘం వద్ద యూరియా నిల్వలు ఉండాలని,ఎప్పటి కప్పుడు నిల్వలను పరిశీలిస్తూ స్టాక్ విషయమై పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.గ్రామంలో పెద్ద రైతులతో ఇతర రైతులకు సాగు పద్ధతులు,వ్యవసాయ అధికారులతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో అమలు అవుతున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.రైతులు లాభసాటి పంట సాగు చేయాలని అన్నారు .వ్యవసాయంతో పాటు పాడి పశువులు పెంచుకుంటే మనకు ఆదాయం లభిస్తుందని కలెక్టర్ సూచించారు.రైతుల పిల్లలు ఎక్కడ చదువుతున్నారు, గ్రామంలో త్రాగునీటి సరఫరా,పాఠశాల,ఆసుపత్రి పనితీరు ఎలా ఉన్నది మొదలగు వివరాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ వాసంతి,వ్యవసాయ శాఖ ఏడి శ్రీనివాస రెడ్డి,పెనుబల్లి మండల తహసీల్దార్ జి. సుధీర్,ఎంపిడిఓ డి.అన్నపూర్ణ, మండల వ్యవసాయ అధికారి ప్రసాద్,శ్రీనివాస్, ఇర్రిగేషన్ ఏఇ ఖాదర్, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి





**-ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 24(తరంగాలు) ఖమ్మం :**

మత సామరస్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.మార్చి 2 నుంచి ప్రారంభంకానున్న రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కారించుకొని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మసీదు (ఇంచార్జులు) ముస్లిం మత పెద్దలతో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...మత సామరస్యానికి ప్రతీకగా ఖమ్మం జిల్లా వుందని,సోదర భావంతో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ మెలగడం జిల్లాలో మంచి సంప్రదాయమని అన్నారు.ఇదే స్పూర్తితో రంజాన్ ఉపవాస దీక్షలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీసుశాఖ దృష్టికి తీసుకురావాలని ముస్లిం మత పెద్దలకు సూచించారు.ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసుశాఖ పక్షాన పూర్తి సహాయ,సహకారాలు అందిస్తామని పెర్కొన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.చోరీ లు జరగకుండా సీసీయస్ పోలీసులు,ఈవ్ టిజింగ్ జరగకుండా షీ టీమ్ బృందాలు అందుబాటులో వుండాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీసు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యకు తమవంతు సహకాహారం అందజేస్తామని అన్నారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు,టౌన్ ఏసీపీ రమణమూర్తి,సిఐ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర చట్టం చేయాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య**



**మహబూబాబాద్ ఫిబ్రవరి 24 తరంగాలు**

వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం సమగ్రమైన శాసనాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా సమగ్ర చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఫిబ్రవరి 24 సోమవారం రోజున మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశం సంగం రాష్ట్ర కమిటీ సభ్యులు వంగూరు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని పెరమాండ్ల జగన్నాథం భవన్లో జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య మాట్లాడుతూ సమగ్ర శాసనం కోసం దేశవ్యాప్తంగా ఎంతో కాలంగా పోరాడుతున్నది కార్మిక సంఘం నాయకులు సమగ్ర శాసనం పై ఒక చిత్తుప్రతిని ప్రవేశ పెట్టడం జరిగింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని పరిశీలిస్తామని చెప్పి చట్టం చేయకుండా కాలయాపన చేసింది 1974లో కేరళలో వామపక్ష పార్టీల కృషి వల్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి సమగ్ర చట్టం తీసుకొచ్చింది నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆ ఊసే ఎత్తడం లేదు కార్మికులు పోరాడితే తప్ప ఈ చట్టం రాదు గ్రామాలలో రిజిస్టర్ ద్వారా వ్యవసాయ కార్మిక పేరు నమోదు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలి సౌకర్యం 57 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికులు 5000 రూపాయల పెన్షన్ ఆరోగ్య బీమా స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనం సంక్షేమానికి ప్రత్యేక లేబర్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఉపాధి కూలీలకు ఆధార్ దేసు పేమెంట్ విధానం రద్దు చేయాలని ఉపాధి పనిలో పని దినాలు 200 రోజులకు పెంచి రోజుకూలి 600 రూపాయలు ఇవ్వాలని పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ పని వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పేదలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్స్ పెంపు రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకూబు బాణాల రాజన్న సహాయ కార్యదర్శి చేపూరి గణేషు జిల్లా నాయకులు గౌడిశాల వెంకన్న ఉప్పనపల్లి శ్రీనివాస్ గొల్లపెల్లి కృష్ణ తగరం తిరుపతి గుండా గాని మధుసూదన్ చింతల బిక్షపతి జక్కుల లింగన్న లింగోజు బ్రహ్మాచారి, పులి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## కోటగుళ్ళు ఆలయానికి నూనె వితరణ



**గణపురం ఫిబ్రవరి 24 (తరంగాలు):**

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ దేవాలయానికి గణపురం మండల కేంద్రానికి చెందిన నారగాని కవిత రవీందర్ గౌడ్ దంపతులు సోమవారం పర్వదినం సందర్భంగా నూనె క్యాన్ ను అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయానికి నూనె క్యాన్ అందజేసిన రవీందర్ కవిత దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ





**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 24,(తరంగాలు):**

హెూప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ హైదరాబాద్ సంస్థ ఫౌండర్ హిమజ రెడ్డి ఆధ్వర్యంలో పల్లె రాజిరెడ్డి ఆర్థిక సహాయంతో జనగాం జిల్లా జఫర్గడ్ మండలం ఉప్పుగల్లుగ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 33 మంది విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష సామాగ్రి రైటింగ్ ప్యాడ్ ,పెన్స్ , పెన్సిల్, ఎరేజర్,శార్పనార్ అందించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరహత్ కౌసర్ మాట్లాడుతూ హెూప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ లాంటి స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సహాయం చేయడంలో ముందు వరస లో ఉండాలని సంస్థను సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పరహాత్ కౌసర్,సంస్థ ప్రతినిధులు పల్లె రాజిరెడ్డి,గాదెపాక భాస్కర్, ఉపాధ్యాయ బృందం వెంకటపతి వెంకటేశ్వర్ రెడ్డి, రాజేందర్, కిరణ్ కుమార్, రాధా, లక్ష్మి, సరిత, దేవిక,దిలీప్ కుమార్,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## బోడగుట్ట తండాలో ఉత్సాహంగా స్వయం పరిపాలన దినోత్సవం

**అలరించిన నృత్యాలు ,సాంస్కృతిక కార్యక్రమాలు**




**కేసముద్రం, ఫిబ్రవరి 24, (తరంగాలు)**

మండలంలోని పిక్లా తండా శివారు బోడగుట్ట తండా ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యతోపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు పాఠశాలలో రకరకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు కార్యక్రమంలో భాగంగా ఉదయం నుంచి విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించడం గ్రామస్తులను ఆకట్టుకుంది అలాగే దేశం మనదే, మేమే ఇండియన్స్ , మీ ప్రేమ కోరే చిన్నారులం ,గురుబ్రహ్మ గురుర్విష్ణు వంటి అనేక నృత్యాలు , పద్యాలు , పాటలు, జీకే మొదలగు కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డివి రమణ , కాంప్లెక్స్ కార్యదర్శి కళ్లెం వీరారెడ్డి , ఉపాధ్యాయులు గనె యాదగిరి, గనే పావని , ఏఏపిసి చైర్మన్ అనిత , అంగన్వాడి టీచర్ గుగులోత్ నీలా, బానోతు పద్మ, గ్రామస్తులు నరేష్ , వెంకన్న , నరేష్ , వినోద , కల్పన ,సరోజ , శిరీష , పద్మ , సాలమ్మ , కొరియో గ్రాఫర్ అంగోత్ అవంతిక, తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి తహసీల్దార్ కార్యాలయంని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ


**-డిప్యూటీ తహసీల్దార్ కల్పనకి మెమో జారీ**





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 24(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ సోమవారం రోజు తుర్కపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేశారు. డిప్యూటీ తాసిల్దార్ కల్పన కోర్ట్ కేసు రిజిస్టర్ ని సక్రమంగా నిర్వహించలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మెమో జారీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తో రివ్యూ నిర్వహించారు. కార్యాలయంలో సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధరణి పై తాసిల్దార్ తో సమావేశం నిర్వహించారు. సమయపాలన పాటించని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కి వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషన్ లను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కోర్ట్ రిజిస్టర్ ని పరిశీలించారు. కుల ధ్రువీకరణ మరియు సేవలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. కళ్యాణ లక్ష్మి మరియు షాదిముబారక్ వంటి సేవలను వెంటనే పరిష్కరించాలి. మీసేవ దరఖాస్తులు వెంట వెంటనే పరిష్కరించాలని అన్నారు.

## సింగిల్ విండోలో సభ్యత్వం ఇవ్వడం లేదని రైతు నిరసన



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 24(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం ఎదుట బండకొత్తపల్లి గ్రామ రైతు గోపాలదాసు బిక్షం నిరసన వ్యక్తం చేశారు. ఏడాది కాలంగా తిప్పుకుంటున్న సంఘం సీఈవో నాగయ్య. యాదాద్రి డీసీవో చెప్పినా లెక్క చేయని సీఈవో. సభ్యత్వం ఇవ్వవద్దని పాలకవర్గం తీర్మానం చేసిందని చెబుతున్న సీఈవో నాగయ్య. రూల్స్ జాన్తానై స్వంత చట్టం అమలు చేస్తున్నాడని సీఈవో పై రైతు ఆరోపణ. రైతుకు సభ్యత్వం ఇవ్వక పోవడం పై డీసీవో ఆగ్రహం. వివరాల కోసం సమాచార హక్కు చట్టం ద్వారా కోరగా సమాచారం ఆలస్యంగా ఇవ్వడమే కాకుండా సహకార సంఘాలు సమాచార హక్కు చట్టం పరిధిలోకి రావని సుప్రీంకోర్టు తీర్పు ఉందని తప్పుడు సమాచారం తెలిపారు అని వాపోయిన రైతు గోపాలదాసు బిక్షం.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన డాక్టర్ ర్యాకల





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 24(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మంలంలోని సూరేపల్లి గ్రామానికి చెందిన కోడెం భాస్కర్ మరియు పచ్చర్లబోడు తండ గ్రామానికి చెందిన గుగులోత్ శ్రీను అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా సోమవారం రోజున బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి రెండు కుటుంబాలకు 5 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో ఆ కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ యం.పి.పి. కేశపట్నం రమేష్, మాజీ సర్పంచ్లు రెడ్డినాయక్, భగవాన్, నాయకులు బాత్క అశోక్, కొండూరు అంజనేయులు, బొడ్డు మైసయ్య, చందర్ గోలియ, కొండూరు సత్యనారాయణ, కాసుల శంకరయ్య, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలల జీవన నైపుణ్యాలపై అవగాహన సదస్సు





**తరంగాలు/సంగెం**

పిల్లలకు జీవన నైపుణ్యాలు నేర్పడము అందరి బాధ్యత అని వరంగల్ ఉమ్మడి జిల్లా మాజీ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ డాక్టర్ కె అనితారెడ్డి అన్నారు సోమవారం సంగెం మండలంలోని కాపుల కనపర్తి గ్రామంలో జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ అధ్యక్షతన అన్నమనేని మేఘంస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల పిల్లలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యురాలు అనితారెడ్డి హాజరై, మాట్లాడుతూ పిల్లలకు హక్కుల పట్ల అవగాహన కలిగించాలని అదేవిధంగా పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించడానికి వారికి జీవన నైపుణ్యాలను నేర్పాలని సూచించారు ముఖ్యంగా ప్రపంచ హెల్త్ ఆర్గనైజేషన్ ఇచ్చిన 10 జీవన నైపుణ్యాలు పిల్లల చదువుతోపాటు వారి ఎదుగుదలకు ఎంతో గాన ఉపయోగపడతాయని తెలిపారు ఎవరైనా పిల్లల హక్కులకు భంగం కలిగించినట్టయితే వారి పైన చర్యలు తప్పవని సూచించారు అదే కాకుండా పిల్లలు బాల్యన్ని వాళ్ళ పట్ల బాలల అక్రమ రవాణా పట్ల బాలలపై జరుగుతున్న లైంగిక దాడుల పట్ల ఏ విధంగా వాటిని గుర్తించాలని కొన్ని మెలకువలను నేర్పించారు ఏదైనా సమస్య ఎదురైతే 1098 గాని 1930 గాని 100 పోలీస్ గాని సమాచారం ఇవ్వచ్చని తెలిపారు ఈ యొక్క కార్యక్రమం నందు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్స్పెక్టర్ సబ్ ఇన్స్పెక్టర్ ఫిలిప్ రాజు ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీకాంత్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ హనుమకొండ సభ్యులు సిరి ఎన్జీవో అధ్యక్షులు డాక్టర్ పరికి సుధాకర్ ఆంటిమెంట్ ట్రాఫిక్ యూనిట్ పోలీస్ కానిస్టేబుల్ శ్రీనివాస్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు రాజన్న వెంకటేశ్వరరావు స్వప్నకుమారి రతన్ సింగ్ తదితరులతో పాటు సుమారు 80 మంది విద్యార్థులు హాజరైనారు.

# ఎండిన వరి పంటకు ఎకరాకు 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి





**-సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం డిమాండ్**

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 24(తరంగాలు):** ఎండిన వరి పంటకు ఎకరాకు 25వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజునయాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని తుక్కాపురం గ్రామంలో చిక్కిరి రవి అనే రైతు వరి పొలాన్ని సిపిఎం, రైతుసంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వేముల బిక్షం మాట్లాడుతూ తాను ఏడెకరాలు నాటేస్తే బోర్ లో నీళ్లు అడుగంటి పోవడంతో వరి చేనుకు నీళ్లు అందక మూడు ఎకరాల వరి పంట ఎండిపోయిందని అన్నారు. తక్షణమే రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చెప్పిన విధంగా రైతు భరోసా డబ్బులను వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. సరైన సమయంలో రైతు భరోసా డబ్బులు రాకపోవడంతో రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తెచ్చి పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేస్తే తీరా చేతికొచ్చే సమయానికి పంట ఎండిపోయిందని వాపోయారు. వారం, పది రోజుల్లో వరి కోతలు ప్రారంభమవుతున్న దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ అధికారులు వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు సంగపాక మారయ్య, ఏపూరి బుగ్గరాములు, మల్లెల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# నూతన అంశాలను నేర్చుకోవాలనే ఉత్సుకత విద్యార్థులు అలవర్చుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-10వ తరగతి పరీక్షలలో మెరుగైన ఫలితాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి**
**-రాబోయే నెల రోజుల పాటు ఫోన్,టీవీలకు దూరంగా ఉండాలి**
**-విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలి**



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి24(తరంగాలు) ఖమ్మం :** నూతన అంశాలను నేర్చుకోవాలనే ఉత్సుకత విద్యార్థులు అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ పెనుబల్లి మండలం,టేకులపల్లి గ్రామంలో పర్యటించి తెలంగాణ మోడల్ పాఠశాల,కళాశాలను తనిఖీ చేశారు. 10వ తరగతి గదిలో విద్యార్థులతో కూర్చొని,ఉపాధ్యాయిని బోధిస్తున్న తీరును పరిశీలించారు. ఉపాధ్యాయుడిలా 10వ తరగతి విద్యార్థులకు కలెక్టర్ సోషల్ స్టడీస్ క్లాస్ తీసుకున్నారు. బెంగాల్ విభజన,ఇండియా మ్యాప్,వాతావరణం వంటి పలు అంశాలను కలెక్టర్,చాక్ పీస్ తో బోర్డుపై బొమ్మలు వేస్తూ విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను పెట్టుకోవాలని,వాటి సాధన దిశగా నూతన అంశాలను నేర్చుకోవాలనే ఉత్సుకతను అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు. మనం వీక్ గా ఉన్న సబ్జెక్టుపై శ్రద్ధ పెట్టాలని,గతంలో జరిగిన పరీక్షల ప్రశ్నా పత్రాలను పరిశీలించి రెగ్యులర్ గా వచ్చే ప్రశ్నలకు సంపూర్ణంగా సిద్ధం కావాలని అన్నారు. తరగతి గదిలో బాగా చదివే పిల్లలు కొంత వెనుకబడిన పిల్లలకు సహాయం చేయాలని,ఇతరులకు మనం ఒక అంశాన్ని బోధిస్తే ఆ అంశం మనకు బాగా గుర్తుంటుందని అన్నారు. రాబోయే నెల రోజులపాటు విద్యార్థులు సెల్ ఫోన్,టీవీ లకు దూరంగా ఉండాలని,పూర్తి సమయం పరీక్షలకు సిద్ధమయ్యేందుకే కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు ఉదయం సమయమ లేచి చదువు కోవాలని అన్నారు. పెట్రోల్ లేకుండా కారు నడవడం ఎలా సాధ్యం కాదో,అదేవిధంగా ఖాళీ కడుపులతో ఉంటే చదువు మెదడుకు ఎక్కదని,విద్యార్థులు తప్పనిసరిగా బ్రేక్ ఫాస్ట్ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు ప్రణాళిక ప్రకారం సిద్ధం కావాలని అన్నారు. జీవితంలో ఎదురు దెబ్బలు సహజమని,అట్టి పరిస్థితులను ఎదుర్కొని లక్ష్యం దిశగా కృషి చేసిన వారే విజయం సాధిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం పాఠశాలలో టాయిలెట్స్ ఎలా ఉంటున్నాయి,రెగ్యులర్ గా క్లీన్ చేస్తున్నారా,మధ్యాహ్న భోజనం నాణ్యత ఎలా ఉంది,స్నాక్స్ ఏం ఇస్తున్నారు మొదలగు వివరాలను కలెక్టర్ పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఇంకనూ కావాల్సిన వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్,పెనుబల్లి మండల విద్యాధికారి సత్యనారాయణ,తహసీల్దార్ సుధీర్,ఎంపిడిఓ అన్నపూర్ణ,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కోటి రూపాయల ఆస్తి నష్టాన్ని నివారించిన ఆత్మకూరు(ఎం) పోలీస్

-హెడ్కానిస్టేబుల్ యాకుబ్ ఖాన్ సారధ్యంలో వీరోచితంగా పోరాటం తెగువతో మంటలను అదుపులోకి తెచ్చిన పోలీసులు

-తెగువతో పోరాడిన పోలీసులకు గ్రామస్తుల నుంచి అభినందించిన వెల్లువ







**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 24(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కోరటీకల్ గ్రామం సోమవారం రోజు మధ్యాహ్నం 2.15 గంటల సమయంలో ఆత్మకూరు(ఎం) పోలీస్ పెట్రోలింగ్ కారుకి కొరటికల్ లో గల రైస్ మిల్ వద్ద పది ఎకరాలలో విస్తరించి ఉన్న గడ్డి మడులు తగులబడుతూ, రైస్ మిల్ వైపు అతి వేగంగా వ్యాపిస్తున్నాయని డయల్ 100 కాల్ రాగా హెడ్కానిస్టేబుల్ యాకుబ్ ఖాన్ సారధ్యంలోని పెట్రోలింగ్ కార్ సిబ్బంది పది నిముషాలలో సంఘటనస్థలాన్ని చేరుకొని, పెట్రోలింగ్ కారులో వెళ్తూనే నీళ్ల ట్యాంకర్ ని సంఘటన స్థలానికి పిలిపించి, మరో పది నిముషాలలో పది ఎకరాలలో వ్యాపించిన మంటల్ని ఆర్పారు. ఆత్మకూరు (ఎం)పెట్రోలింగ్ సిబ్బంది సమయస్ఫూర్తితో వీరోచితంగా పోరాడి తెగువతో కేవలం 20 నిముషాలలో పూర్తి స్థాయిలో మంటల్ని అదుపులోకి తెచ్చి, కోటి రూపాయల విలువ చేసే రైస్ మిల్, గడ్డి వాములు, కట్టెసిన పశువులు అగ్నికి ఆహుతి కాకుండా కాపాడారు.పోలీసులకు గ్రామస్తుల నుంచి అభినందనలు వెల్లువ.

## మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసిన కలెక్టర్ హనుమంతరావు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 24(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం సోమవారం రోజు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ హన్మంతరావు తనిఖీ చేశారు. వంట పదార్థాలను పరిశీలించి పాఠశాల విద్యార్థులకు భోజనాన్ని వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. ప్రతీరోజు ఏజెన్సీ నిర్వాహకులు మధ్యాహ్న భోజనంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించిన కలెక్టర్.

## ప్రమాదానికి గురైె హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారికి పరామర్శ

పరామర్శించిన డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 24(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం చాడ గ్రామానికి చెందిన మాలధారులు కుంభమేళా వెళ్లి వస్తూ దారి మధ్యలో ప్రమాదానికి గురైె హైదరాబాద్ ప్రైవేటు హస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని టేస్కాబ్ మాజీ వైఎస్ చైర్మన్ డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పరామర్శించారు.

## ప్రథమ వర్ధంతి సంస్మరణ సభ లో పాల్గొన్న జిల్లా ప్రజా పరిషద్ మాజీ అధ్యక్షులుఎలిమినేటి సందీప్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 24(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి జేవీ గార్డెన్స్లో కీ,,శే,, దొడ్డబోని చంద్రం యాదవ్ ప్రథమ వర్ధంతి సంస్మరణ సభలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ తాజామాజీ అధ్యక్షులు ఎలిమినేటి సందీప్ రెడ్డి , తాజామాజీ భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి , బి ఆర్ ఎస్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి , జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి ,భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి క్యామ మల్లేశ్ , మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి , మాజీ జెడ్పీటీసీ కోట పుష్పలత మల్ల రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు బండ రామస్వామిని పరామర్శించిన తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 24(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బండ రామస్వామి ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకుని పరామర్శించారు. అనంతరం యాదగిరిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గౌటి సదానందం భార్య గౌటి లక్ష్మీ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సోమవారం రోజున మృతుల ఇరు కుటుంబాలను పరామర్శించారు. వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


## మానవత్వాన్ని చాటుకున్న విద్యుత్ శాఖ జిల్లా సూపరిండెంట్ రుదిరాల సుదీర్ కుమార్





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 24(తరంగాలు):** సేవే లక్ష్యం వారి అనాధ శరణలయం మహబూబ్ నగర్ కి చెందిన 50 మంది అనాధ పిల్లలను సోమవారం రోజున మహబూబ్ నగర్ జిల్లా విద్యుత్ శాఖ జిల్లా సూపర్ డెంట్ రుదిరాల సుదీర్ కుమార్ యాదగిరి గుట్టకు తీసుకువచ్చి లక్ష్మీనరసింహ స్వామి దర్శనం చేయించి వారికీ భోజనాలు ఏర్పాటు చేసి వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ అనాథలను అక్కున చేర్చుకొని వారికి పిడికెడు అన్నం పెడితే చాలు నీ జీవితం ధన్యం అని చెప్పే పెద్దల మాటలు అక్షర సత్యం అని అన్నారు . అనాథ పిల్లలకు మీకు తోచినంత ఎదో ఒకటి దానం చేయండి రేపు అది నీకు పుణ్యం అనే రూపంలో నీ ఇంట్లోనే ఉంటుంది అని అన్నారు . అనాథ పిల్లలను ఎప్పుడూ అవహేళన చెయ్యొద్దు అని అనాథ శరణలయాలను నిర్వహిస్తున్న నిర్వాహకులకు మనం అండగా ఉండాలని కోరారు . అనాథలకి అన్నం పెట్టండి అండగా ఉండండి అని అన్నారు. వారితో పాటు బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్ మరియు జిల్లా అధ్యక్షులు బొబ్బిలి మురళి తదితరులు పాల్గొన్నారు

## శివ కళ్యాణానికి ముస్తాబైన ఉమామహేశ్వర దేవాలయం






**గణపురం ఫిబ్రవరి 24(తరంగాలు):** మండలంలోని ధర్మారావుపేట గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయం శివ కళ్యాణ మహోత్సవానికి ముస్తాబైనట్లు ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ తెలిపారు. ఈనెల 26న ప్రధాన అర్చకులు శ్రీ లంకా రాజేశ్వరరావు శర్మ గణపతి పూజతో ప్రారంభించి స్వామివారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించనున్నారు. సాయంకాలం 6 గంటలకు విగ్రహ దాతలు పూజారి చంద్రకళ స్వామి దంపతులతో గ్రామ భక్తుల సామూహిక కళ్యాణ మహోత్సవం జరుపుతారని తెలిపారు. రాత్రి 12 గంటలకు రుద్రభిషేకం తర్వాత మహాన్యాసంతో కార్యక్రమాలు జరుగుతాయని త.ఈ కార్యక్రమాలకు పరిసర ప్రాంత గ్రామపంచాయతిలు నగరంపల్లి, బస్వరాజుపల్లి, గొల్లపల్లి, పరశురాంపల్లి, వెంకటేశ్వర్లపల్లి గ్రామాల భక్తజనులు శివ కళ్యాణ మహోత్సవానికి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మృతుడు బలుగుల యాదయ్య కుటుంబానికి 5000/-ల ఆర్థిక సహాయంఅందించిన కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీఫ్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 24(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుక్కాపూరం గ్రామంలో సోమవారం రోజు బలుగుల యాదయ్య మరణించారు.కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీఫ్ రెడ్డి నుండి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల బాల నరసింహ,సామ బుచ్చిరెడ్డి, చిక్కిరి రవి, మాజీ చైర్మన్ మారుపాక నరసింహా, వనం నరేష్, డైరెక్టర్ వనం యాదయ్య, చెరుకు రాములు, మారుపాక స్వామి,సంఘపాక నరసింహ, వనం బాలయ్య, మేడబోయిన యాదగిరి, యాట నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లోని వైద్యులను నకిలీ వైద్యులుగా ముద్ర వేసే ఆలోచన మానుకోవాలీ

-ఐఎంఏ డాక్టర్లను, జూనియర్ డాక్టర్లను కోరుతున్న సుశృత గ్రామీణ వైద్యులు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 24(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు బి ఎల్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు శాంతియుతంగా ఇందిరా పార్కు దగ్గర 18 వ తేదీ రోజున పెట్టుకున్న ఆత్మ గౌరవ సభకి శాసన మండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం ని ఆహ్వానిస్తే వారు గ్రామీణ వైద్యుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి మీకు న్యాయం చేస్తా అని మాకు మాట ఇచ్చిన సందర్భంగా అక్కసుతో ఐఎంఏ డాక్టర్లు , జూనియర్ డాక్టర్లు వాళ్ళ ఇష్టానుసారంగా మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు అనే వారు అసలే వైద్యులు కారు అని పిచ్చి కూతలు కూస్తున్న డాక్టర్ల అందరికి ఒక్కటే విజ్ఞప్తి మేము ధర్మ బద్ధంగా , శాంతియుతంగా మేము చేస్తున్న పోరాటానికి అడ్డు రావొద్దు అని కోరుతున్నాము . మా న్యాయ పరమైన హక్కులను ప్రభుత్వానికి విన్నవిస్తున్నామని మధ్యలో మీకు సంబంధం లేకున్నా మా గ్రామీణ వైద్యులని నకిలీ డాక్టర్లు గా ముద్ర వేసే ఆలోచనలో ఉన్న మీరు అవి మానుకోవాలని కోరారు . ఇప్పటికి , ఎప్పటికి గ్రామాలల్లో ఉన్న ప్రజలకు గ్రామీణ వైద్యునీ సేవలు కొడుకుతో సమానమని అని గుర్తు చేశారు .

# మాధవరావుపల్లిలో ఘనంగా గ్రామదేవతల తిరుగువారం

**పూజలు నిర్వహించిన ఎస్ఐ**





**గణపురం ఫిబ్రవరి 24 (తరంగాలు):** మండలంలోని మాధవరావుపల్లి కాలనీలో గ్రామ దేవతల తిరుగువార కార్యక్రమాన్ని శుక్రవారం కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపురం ఎస్ఐ రేఖ అశోక్ గ్రామదేవతల వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు గోవర్ధన వెంకటాచార్యులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కాలనీ వాసులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దుగ్యాల లక్ష్మణ్ రావు ప్రభాకర్ రెడ్డి చెవ్వ రాజు జిట్టబోయిన సదయ్య చిత్తారి అశోక్, నార్లాపురం శ్రీనివాస్ తదితర గ్రామ పెద్దలు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్ లో ఆర్ట్స్ క్రాఫ్ట్ మడ్ డే వేడుకలు







**గణపురం, ఫిబ్రవరి 24(తరంగాలు):** ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్లో ఆర్ట్స్, క్రాఫ్ట్ అండ్ మడ్ డే కార్యక్రమం జరుపుకోవడం జరిగింది .నర్సరీ PP1,PP2 క్లాస్ స్టూడెంట్స్ ఈ కార్యక్రమంలో పాల్గొని హార్ట్,క్రాఫ్ట్ అండ్ మడ్ గురించి రకరకాల పూలు ,పండ్లు,ప్రకృతి, జంతువులు మొదలగు వాటిని ఆర్ట్స్ వేయడం జరిగింది. అలాగే మట్టితో వివిధ రకాల పాత్రలు దేవుడి బొమ్మలు రకరకాల వస్తువులు, ఇతర బొమ్మలను తయారు చేయడం జరిగింది .విద్యార్థిని విద్యార్థులు చాలా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న కళల్ని నైపుణ్యాన్ని వెలికి తీసి వాళ్లలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా వారు నైపుణ్యాన్ని ప్రతిభ పొందుతారని ఇలాంటి కృత్యాలు చేయడం వల్ల విద్యార్థుల లో దాగి ఉన్న కలల్ని బయటికి తీయొచ్చు అని వారి భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా మారుతుందని పాఠశాలలో అనేక రకాల కార్యక్రమాల్ని నిర్వహించి పిల్లల్లో అద్భుతమైన భవిష్యత్తును కలిగే విధంగా విద్యార్థుల్ని తీర్చి దిద్దడం కోసం రకరకాల ప్రయోగాలతో ,పద్ధతులతో విద్యార్థులకు కలల్ని ప్రయోగాత్మకంగా నేర్పించడం వారి భవిష్యత్తుని తీర్చిదిద్దడం జరుగుతుందని ప్రిన్సిపాల్ పిల్లల్ని కొనియాడారు ఈ కార్యక్రమంలో టీచర్స్ చిన్నపిల్లలకు నర్సరీ ,ఎల్కేజీ ,యూకేజీ పిల్లలకు నైపుణ్యాలు పొందుటకు సహకరించి ఆర్ట్స్ ,క్రాఫ్ట్ నేర్పించడం చేయడం జరిగింది.

# యువత స్వయం ఉపాధితో ఎదగాలి

**ఎస్సై మాలోత్ సురేష్**



**నర్సింహులపేట, ఫిబ్రవరి 24 తరంగాలు** యువత స్వయం ఉపాధితో ఎదగాలని ఎస్సై మాలోత్ సురేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయ నూతన షట్టర్లలో.. రామన్నగూడెం గ్రామానికి చెందిన కుదుర్ల నాగరాజు ఏర్పాటుచేసిన "నూతన షాపు" ను ప్రారంభించి మాట్లాడారు. యువత సొంత వ్యాపారంతో ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహబూబ్ ఖాన్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి రణధీర్ రెడ్డి, మాజీ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బండి రమేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడుదుల రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు అల్వాల శ్రీను, దోమల యాదగిరి, బిఆర్ఎస్ నాయకులు బట్టిపల్లి అర్జున్, గంగాధరి సురేష్, కుదుర్ల అర్జున్, విజయ్, రవి తదితరులు పాల్గొన్నారు

# తీర్థాల జాతరలో ట్రాఫిక్ ఆంక్షలు,పార్కింగ్ ప్రదేశాలు

**-ఖమ్మం సీపీ సునీల్ దత్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 24(తరంగాలు) ఖమ్మం :** ఖమ్మం రూరల్ నుండి వచ్చే ద్విచక్ర వాహనాలు,కార్లు వయా పల్లెగూడెం,గోళ్ళపాడు మీదుగా ఆకేరు బ్రిడ్జి వరకు మాత్రమే అనుమతిస్తారు.రహదారికి ఇరువైపుల,రహదారిపై వాహనాలను ఎట్టిపరిస్థితుల్లో నిలుపరాదు. నిర్దేశించిన పార్కింగ్ స్థలం లో మాత్రమే వాహనాలు నిలపాలి.అదేవిధంగా ఖమ్మం పట్టణానికి సంబంధించిన భక్తులు దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో గోళ్లపాడు రహదారి వన్ వే చేయడం వలన కామంచికల్ గ్రామ పంచాయతీ దగ్గర నుండి వయా ముత్యాలగూడెం,కోయ చిలక గ్రామాల వైపు నుండి ఖమ్మం వెళ్లాలి.పల్లెగూడెం మీదుగా వచ్చే ట్రక్కులు ట్రాలీలు ఎంవీ పాలెం మీదుగా గూడూరుపాడు,తనగంపాడు,గుండాల తండా మీదుగ తీర్థాల రావాలి.టెంపుల్ కు చుట్టుపక్కల ఒక కిలోమీటరు వరకు ఎటువంటి వాహనాలకు అనుమతి లేదు.వివిధ ప్రాంతాల నుంచి జాతరకు వచ్చు భక్తులు వారి వారి వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ స్థలాలలో నిలిపి డ్యూటీలో ఉన్న పోలీసులకు. తోటి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సహకరించి జాతరను విజయవంతం చేయాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కోరారు.తీర్థాల సంగమేశ్వరస్వామి దేవాలయం మహాశివరాత్రి సందర్భంగా తీర్థాల జాతరకు వెళ్లే భక్తులకు ఖమ్మం పోలీసులు కీలక సూచనలు చేశారు.ఈమేరకు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా జాతరకు వాహనాల్లో వెళ్లే భక్తులు అనుసరించాల్సిన పద్ధతులు,పార్కింగ్ ప్రదేశాలపై సీపీ పలు సూచనలు చేస్తూ ప్రకటన జారీ చేశారు.ఖమ్మం పట్టణం వైపు నుంచి వచ్చే వాహనాలు వయా దానవాయిగూడెం,రామన్నపేట,కామాంచికల్ మీదుగా వచ్చి కామాంచికల్ మున్నేరు వాగు బ్రిడ్జి రోడ్డుకి ఇరువైపుల సూచించిన పార్కింగ్ స్థలంలో ఆర్టీసీ బస్సులు మినహా,ద్విచక్ర వాహనాలు,కార్లు,ఆటోలు పార్కింగ్ చేసుకోవాలి.ట్రాక్టర్లు,లారీలు కామంచికల్, పాటివారి గూడెం నుండి జాన్ బాద్ తండా వెళ్లే దారిలో వెళ్లి కామంచికల్ బ్రిడ్జి దగ్గర పార్కింగ్ ప్రాంతాలలో వాహనాలు పార్కింగ్ చేయాలి.డోర్నకల్, పాపటిపల్లి మీదుగా వచ్చే వాహనాలు కామాంచికల్ గ్రామానికి ముందు చెరువు వద్ద కుడి వైపు ఉన్న జామయిల్ తోటలో గల పార్కింగ్ ప్రదేశంలో వాహనాలు నిలపాలి. మద్దివారిగూడెం, మంగళగూడెం వైపు నుంచి వచ్చే వాహనాలకు తీర్థాల గ్రామ ప్రవేశం వద్ద వాహనాలు నిలుపుకోవాలి .కురవి,ములకలపల్లి వైపు నుండి తీర్థాల జాతరకు చేరుకునే భక్తులు తమ వాహనాలైన ఆటోలు,ట్రాక్టర్లు వయా యంవి పాలెం,గుండాల తండా మీదుగా తీర్థాలకు చేరుకోవాలనీ సూచించారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమలు

**-ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 24(తరంగాలు) ఖమ్మం :** ఈ నెల 27న నిర్వహించనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 163 పి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ది.25.02.2025 సాయంత్రం 6:00 గంటల నుండి ది. 27.02.2025 సాయంత్రం 6:00 గంటల వరకు అంక్షాలు అమలులో వున్నందున ప్రజలు ఐదుగురు కంటే ఎక్కువ మంది గుంపులుగా ఉండరాదని పెర్కొన్నారు.అదేవిధంగా ఎవరూ రెచ్చగొట్టేవిధంగా వ్యాఖ్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం చేయరాదని సూచించారు.ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినా/అతిక్రమించినా,చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎక్కడైనా డబ్బు,మద్యం ఉచిత కానుకల ద్వారా ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడంతో పాటు ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయకూడదని తెలిపారు. అదేవిధంగా ఎన్నికల ప్రచారం గడువు ముగిసిన తరువాత ఐదుగురికి మించకుండా మైకులు, స్పీకర్లు లేకుండా ఇంటింటికి ప్రచారం చేసుకునే వారికి ఈ అంక్షాలు వర్తించవని పెర్కొన్నారు. అదేవిధంగా విధి నిర్వహణలో ఉన్న పోలీసు / ఫారెస్ట్/ కేంద్ర బలగాలు హోంగార్డులు మరియు ఎస్ పి ఓ లకు నిషేధ అంక్షాలు నుంచి మినహాయింపు వుంటుందన్నారు.



ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను సిద్ధం చేశామన్నారు.ఎన్నికలలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు.ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ... పారదర్శక ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని అన్నారు.పోలింగ్ సందర్భంగా ఓటర్లకు భద్రత రీత్యా ఎలాంటి సమస్యలు ఎదురైన డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. 1. పోలింగ్ స్టేషన్ పరిధిలో ఐదుగురు కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడటం,ఊరేగింపులు చేయడం నిషేధం.

2 పోలింగ్ కేంద్రాలకు కిలోమీటర్ దూరం వరకు ఆత్మరక్షణ పేరుతో కర్రలు, తుపాకులు, మారణాయుధాలతో సంచరించడం నిషేధం. 3 బహిరంగ ప్రదేశాల్లో షామియానాలు, పందిళ్లు వంటి తాత్కాలిక నిర్మాణాలు చేపట్టడానికి అనుమతి లేదు.

4 ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆంక్షల సమయంలో మైకులు,స్పీకర్ల ద్వారా పాటలు పెట్టడం, ప్రజలను ఉద్దేశించి ప్రసంగాలు చేయడం నిషిద్ధం 5 వ్యక్తులు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్లకార్డులు, చిత్రాలు, గుర్తులు ప్రదర్శించడం, చట్టబద్ధమైన అధికారానికి భంగం కలిగించే లేదా ధిక్కరించే నేరానికి దారితీసే అవకాశం ఉన్న ఏదైనా ప్రసంగం నిషేధమన్నారు.

# మూడో రైల్వే లైన్ తో పాటు నాలుగో నంబర్ ప్లాట్ ఫారం నిర్మించాలి

**-రైల్వే కన్ స్ట్రక్షన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కు వినతిపత్రం అందజేత.**

**-శంతన్ రామరాజు...**

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 24 (తరంగాలు)** కొత్తగా వేస్తున్న మూడో రైల్వే లైన్ కు నాలుగో నంబర్ ప్లాట్ ఫారం నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు రైల్వే నిర్మాణపనుల పర్యవేక్షణలో భాగంగా మానుకోటకు వచ్చిన రైల్వే కన్ స్ట్రక్షన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గంటా శ్రీనివాస్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ రైల్వే మూడో లైన్ కు మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో నాలుగో ప్లాట్ ఫారం తప్పనిసరిగా నిర్మించాల్సిందే అని పునరుద్ఘాటించారు. ప్రస్తుతం ఉన్న రెండు ప్లాట్ ఫారాలకు అదనంగా నాలుగో ప్లాట్ ఫారం నిర్మించకుంటే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. శ్రీనివాస్ టాకీస్ వైపు కేవలం 120 మీటర్ల బేబీ ప్లాట్ ఫారం మాత్రమే నిర్మించి దీనికి ఫుట్ ఓవర్ బ్రిడ్జి ద్వారా మూడో నంబర్ ప్లాట్ ఫారం పై రైలు ఎక్కాల్సి ఉంటుందని అన్నారు. వాస్తవానికి 540 మీటర్ల ప్లాట్ ఫారం అవసరం ఉంటుందన్నారు. వరంగల్ తరహాలో పూర్తిస్థాయి ప్లాట్ ఫారం ఉంటేనే పిల్లలు, వృద్ధులు, గర్భిణీలకు ఇబ్బందులు తలెత్తవన్నారు. రోజూ వేలాదిమంది ప్రయాణికులు, లక్షలాది రూపాయల ఆదాయంతో అత్యంత రద్దీగా ఉన్న స్టేషన్లో పూర్తిస్థాయి మౌళికవసతుల కల్పన అత్యవసరం అని అన్నారు. అసలీ సమస్యపై పట్టణ ప్రజలకు సరైన అవగాహన లేకపోవడంతో ప్రశ్నించేవారు లేక రైల్వే అధికారులు తమపని తాము చేసుకుంటూ పోతున్నారని విచారం వ్యక్తంచేశారు. ఇప్పుడు మేల్కొకుంటే.. భవిష్యత్తులో మనకష్టాలకు మనమే కరణమవుతామని హెచ్చరించారు. రెండునిమిషాలు ఆగే ట్రైన్ ఎక్కాలంటే చివరి సెకన్లలో అయినా ఎక్కే అవకాశం కేవలం నాలుగో ప్లాట్ ఫారం ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. అలాగె ట్రైన్ వస్తే శ్రీనివాస్ టాకీస్ ఏరియాలో విపరీతమైన రద్దీ ఉంటుందని అదనపు ప్లాట్ ఫారం వస్తే ఆఫీసర్స్ క్లబ్ దగ్గర కూడా ఒక గేటు పెడితే ఫలితం ఉంటుందన్నారు. అదనపు ఫుట్ ఓవర్ బ్రిడ్జితో పాటు లిఫ్టులు, ఎస్కలేటర్లు కూడా అవసరమే అన్నారు. మున్ముందు మరిన్ని రైళ్లు ఆగే అవకాశం ఉన్నందున ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అమృత్ భారత్ స్టేషన్ గా ఉన్న మహబూబాబాద్ రైల్వేస్టేషన్ కు నాలుగో ప్లాట్ ఫారం ఉంటేనే పరిపూర్ణంగా ఉంటుందన్నారు .ఇంకా ఈకార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు సోమారపు వీరస్వామితో పాటు రైల్వే అధికారులు కోడారి రాధాకృష్ణ, రణదీర్ తదితరులు ఉన్నారు.

# మహబూబాబాద్ జిల్లా పద్మశాలి సంఘం నూతనకార్యవర్గం ఎన్నిక





**-అఖిలభారత పద్మశాలి సంఘం అనుబంధం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 24 (తరంగాలు)**
భక్త మార్కండేయ శివాలయము మహబూబాబాద్ నందు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కమర్తపు మురళి ఆదేశాల మేరకు 17వ అఖిలభారత పద్మశాలి సంఘం, 8 వ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలను విజయవంతం చేయడానికి గోడ పత్రిక ఆవిష్కరణకు వచ్చిన సందర్భముగా శ్రీ మాచర్ల రామచందర్ రావు జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి సమావేశం ఏర్పాటు చేసి పోస్టర్ ఆవిష్కరించారు. ఇదే సందర్భములో గతంలో ఉన్న కార్యవర్గము పదవీ కాలము ముగిసినందున నూతన జిల్లాకార్యవర్గం ఏర్పాటు చేయవలెనని సమావేశానికి హాజరైన ముఖ్యులు సమావేశం ఏర్పాటు చేసి వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందరి సూచనలను తీసుకొని సభను విజయవంతం చేయాలని దృక్పథంతో తప్పనిసరిగా జిల్లా కార్యవర్గం ఏర్పాటు చేయాలని నిర్ణయము తీసుకోవడం జరిగినది. రాష్ట్ర బాధ్యులు జిల్లా ముఖ్యుల ఆదేశాల మేరకు ఆలోచన చేసి అందరి సమక్షంలో ఏకాభిప్రాయంతో జిల్లా కార్యవర్గమును ఏర్పాటు చేయనైనది. జిల్లా అధ్యక్షులు చిలుక మారి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు అనుమాల వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నాల సాగర్, ప్రధాన కార్యదర్శి,సామల నరసయ్య, కోశాధికారిజిబొమ్మ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కారంపూడి ఉపేందర్, జిల్లాలోని పద్మశాలి కుల బాంధవులు హాజరైన అందరి సభ్యుల ఏకాభిప్రాయంతో కమిటీని ఏర్పాటు చేయనైనది. ఇట్టి సమావేశానికి హాజరైన కుల బాంధవులు మార్కండేయ దేవస్థానము ట్రస్ట్ చైర్మన్ కైరం కొండ వీరన్న మరియు కమిటీ సభ్యులు ములుక కృష్ణమూర్తి, కోమాకుల రాజేశ్వర్, మామిడాల శ్రీనివాస్, సామల లక్ష్మీనారాయణ, దునపర్తి వెంకటేశ్వర్లు, చెన్నూరి విజయలక్ష్మి సామల వెంకటేశ్వర్లు, సామల రమేష్, తవటం శ్రీనివాస్, చలమల్ల నాగేశ్వరరావు, గడదాసు వెంకన్న, పాల్గొనడం జరిగింది.

# మహాశివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**-ఆలయ ప్రధానార్చకులు గంగు ఉపేంద్ర శర్మ**

**-ఈనెల 25వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు ఘనంగా మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు**



**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన కాకతీయుల ఆరాధ్య దైవం వేస్తంబాల రుద్రేశ్వర స్వామి వారి కళ్యాణ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ ప్రధాన అర్చకులు ఉపేంద్ర శర్మ అన్నారు.హనుమకొండ చౌరస్తాలోని వేయి స్తంభాల రుద్రేశ్వర స్వామి ఆలయంలో విలేకరుల సమావేశం ఆలయ కార్యనిర్వాహణ అధికారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ... కాకతీయుల కాలంలో ప్రతిష్ఠించిన రుద్రేశ్వర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఈ కళ్యాణానికి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వామివారిని దర్శించుకునేందుకు,స్వామివారి కల్యాణానికి కావలసిన ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు.ఈనెల 25వ తేదీ నుండి మార్చి 1 వ తేదీ వరకు శ్రీశ్రీశ్రీ రుద్రేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఆలయంలోకి వచ్చే భక్తులకు సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని, అదేవిధంగా స్వామివారిని దర్శించుకునేందుకు తరలివచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు పోలీసుల సహకారంతో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా రెవెన్యూ మున్సిపాలిటీ తదితర శాఖలు కృషి చేస్తాయని ఆయన తెలిపారు. మంగళవారం నుండి రుద్రేశ్వర స్వామి వారి ఉత్సవాలు ప్రారంభించడం జరుగుతుందని ఈ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించనున్నారని తెలిపారు. అదేవిధంగా మంగళవారం రోజున మహా చండీయాగం,స్వామివారికి రుద్రాభిషేకం పుష్పాభిషేకం నిర్వహించి మరుసటి రోజు బుధవారం రోజున భక్తులకి రుద్రేశ్వర స్వామి వారు దర్శనమిచ్చేందుకు పంచామృతాలు పుష్పార్చన తో పాటు 25 కేజీల నెయ్యి 25 కేజీల పంచదారతో పాటు పలు రకాల అభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.బుధవారం సాయంత్రం మహాశివరాత్రి పర్వదినాన్ని పురవిష్కరించుకొని స్వామివారి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని వీక్షించ వలసిందిగా కోరుచున్నాము.అదేవిధంగా శివరాత్రి రోజు సాయంత్రం ఉపవాస దీక్ష చేపట్టిన భక్తులకే ఆత్మ ఆధ్యాత్మిక పారాయణం కూచిపూడి భరతనాట్యం లాంటి కార్యక్రమాలను దేవ ధర్మ దాయ శాఖ మంత్రి కొండ సురేఖ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించనున్నట్లు తెలిపారు.అనంతరం ఆలయ కార్యనిర్వాహన అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ... భక్తుల సౌకర్యార్థం సకల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని,ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అనిల్ కుమార్,గట్టు మహేష్ బాబు,చోల్లేటి కృష్ణమాచారి,మధుకర్,అర్చకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి పురస్కరించుకొని కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సన్నాహక సమావేశ

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 24 (తరంగాలు)**
జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ఆదేశానుసారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఆసౌకార్యాలు కలగకుండా వైద్య పరంగా తీసుకోవలసిన ముందు జాగ్రత్తల గురించి కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య వైద్యాదికారులతో, సిబ్బందితో ప్రోగ్రాం అధికారులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ సారంగం, డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రవణ్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పక్షాన నాలుగు ప్రదేశాలలో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అవి కురివి వీరభద్ర స్వామి ఆలయము, ఎగ్జిట్ గేటు వద్ద ప్రధాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందనీ. అంతేకాకుండా కళ్యాణ మండపము ఉపకేంద్రము,





మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.అంతేకాకుండా ప్రతీ ప్రథమ చికిత్స కేంద్రాలలో ఉదయం ఎనిమిది గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఒక టీం రాత్రి 8 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 8 గంటల వరకు ఇంకొక టీం రెండు విడతలుగా 64 మంది సిబ్బందికి డ్యూటీలు వేయడం జరిగిందని వీటి పర్యవేక్షణకై ప్రోగ్రాం అధికారులను క్యాంప్ ఇంచార్జ్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వీరాజిత, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సిహెచ్ ఓ శ్రీహరి, ఎం పి హెచ్ ఈ ఓ ఎండి గౌస్, పిడిఎంవోలు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వాదించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



**నర్సింహుల పేట,ఫిబ్రవరి 24(తరంగాలు)**
నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన తడబోయిన వెంకన్న కుమారుడు డాక్టర్ అనిల్ కుమార్ వివాహ వేడుక రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్ని నూతన జంటను ఆశీర్వాదించిన నర్సింహుల పేట మండల అధ్యక్షులు జినుకల రమేష్ వారితో పాటు గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కాస యాకన్నా,,యూత్ కాంగ్రెస్ డోర్నకల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రేఖ అనిల్ కుమార్ యాదవ్ పెద్ద గొల్ల రేఖ ఐలయ్య మండల కాంగ్రెస్ నాయకులు చిర సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య అతిథిగా హాజరుకానున్న మాజీ మంత్రి,బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
ఈ నెల 26 న ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హన్మకొండ హయగ్రీవ గ్రౌండ్స్ లో నిర్వహించే మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళన కార్యక్రమానికి మాజీ మంత్రి,బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.కేటీఆర్ ను కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేసి, ప్రత్యేకంగా ఆహ్వానించిన ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రతీ సంవత్సరం ఓరుగల్లు ఆధ్యాత్మిక,సాంస్కృతిక వైభవం ఉట్టిపడేలా మహా శివరాత్రి నిర్వహిస్తామని ఈ సారి వేడుకలకు హాజరవ్వాలని కోరిన రాకేష్ రెడ్డి సానుకూలంగా స్పందించిన కేటీఆర్ తప్పనిసరి హాజరవుతానని తెలిపి, వేడుకలకు సంబంధించిన ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు.గత వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్,పద్మశ్రీ మాడుగుల నాగఫని శర్మ,పద్మశ్రీ గరికపాటి నరసింహ రావు,తనికెళ్ళ భరణి,గంగాధర శాస్త్రి,శశిధర్ శర్మ,జేడి లక్ష్మినారాయణ,పల్లా రాజేశ్వర్ రెడ్డి లు హాజరైన విశేషాలు వివరించిన రాకేష్ రెడ్డి అలాగే ఈ ఏడాది చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సి ఎస్ రంగరాజన్, ఇస్కాన్ స్వామి జీ ప్రణవానంద దాస్,జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు,దేశపతి శ్రీనివాస్,పద్మశ్రీ గడ్డం సమ్మయ్య లాంటి వారు వస్తున్నారని తెలిపారు.

## పి ఆర్ టి యు (టీఎస్)ఎమ్మెల్సీ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి ని గెలిపిద్దాం





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో 24 (తరంగాలు)**
పి ఆర్ టి యు టి ఎస్ అధికార ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ పింగలి శ్రీపాల్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ మహబూబాబాద్ పట్టణంలోని పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయమునందు ( శివాలయం లో) అభిషేకము మరియు అర్చన ప్రత్యేక పూజలు నిర్వహించిన పి ఆర్ టి యు టి ఎస్ జిల్లాఅధ్యక్షులు సంకా బద్రినారాయణ మరియు మండల శాఖ ప్రధాన కార్యదర్శి కాపరబోయినా సుజాత , రాష్ట్ర బాధ్యులు గాయత్రి, శ్యామల దేవి, సుశీల, దామోదర్, జిల్లా బాధ్యులు సునీత, శంకర్ నాయక్, భోజన్, హైమావతి, శ్రీధర్, మంగీలాల్, చీనా బృందం. ఈ సందర్భాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ మాట్లాడుతూ అనేక జీవోలు తీసుకొచ్చిన చరిత్ర పి ఆర్ టి యు యూనియన్ కుందని, అదేవిధంగా శ్రీపాల్ రెడ్డి గెలిచిన వెంటనే సిపిఎస్ రద్దు, కార్పొరేట్ స్థాయి లో వైద్యం, పిఆర్సి, పెండింగ్ డి ఎ లు, సి ఆర్ టి లకు మరియు కేజీవీబీ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ రావడానికి కృషి చేస్తారని, అదేవిధంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనం ఇప్పిస్తామని తెలిపినారు. నల్గొండ,ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని కోరినారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో అగ్రకులాల నోట్లను తిరస్కరించి..ఓట్లను బీసీలకు వేయండి

-రాష్ట్రంలో రెడ్ల పాలన పోవాలంటే..ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలను గెలుపించాలి

-ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ గెలుపు..రాష్ట్ర రాజకీయాలకు మలుపు

-బీసీ ఎమ్మెల్సీని గెలిపించి..అగ్రకుల ఉపాధ్యాయ సంఘాలకు ఎన్నికల్లో గుణపాఠం నేర్పాలి

-ఐదు శాతం ఉన్న రెడ్లు..ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలా గెలుస్తారు

-ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలు గెలిస్తే 2028లో..బీసీ సీఎం ఖాయం

-ఈ ఎన్నికలు బడుగుల ఆత్మగౌరవానికి..బలిసినోళ్ళ ఆధిపత్యానికి మధ్య జరుగుతున్న పోరు

-బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థి సంఘం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ను బీసీలంతా ఏకమై భారీ మెజార్టీతో గెలిపించాలని, బీసీలను గెలిపించడం ద్వారా రాష్ట్రంలో బీసీల రాజకీయ శకం ప్రారంభమవుతుందని,రాష్ట్ర రాజకీయాలను రేపటి భవిష్యత్ లో బీసీలే శాసించనున్నారని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వండకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు.హన్మకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ను బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలంతా సంఘటితమై గెలిపిస్తే రాష్ట్ర రాజకీయాలలో రెడ్ల రాజకీయాలకు అడ్డుకట్ట వేసి, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి బీసీ సీఎం కావడం ఖాయమన్నారు. నల్గొండ,ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 26 వేల ఓట్లు ఉంటే కేవలం 2000 ఓట్లు మాత్రమే రెడ్డి సామాజిక వర్గానికి ఉన్నాయని,మిగతా 24 వేల ఓట్లు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీల ఓట్లే ఉన్నాయని, ఎన్నికలు ఐదు శాతం కూడా లేని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు నలుగురు అభ్యర్థులు నిలబడితే 90 శాతం బహుజనులలో బీసీలు ఇద్దరే పోటీలో ఉన్నారని, దీంతో బీసీల ఓటు బీసీలు వేసుకున్న 100 శాతం విజయం సాధించుతారని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు.అల్ ఇండియా బీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 5 శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి అన్ని ఉపాధ్యాయ సంఘాలు గెలుపు గుర్రాల పేరుతో రెడ్లకు బి ఫామ్ లు ఇచ్చాయని,బీసీలకు మాత్రం టికెట్లు నిరాకరించి బహుజనులను అవమానించారని, అందుకే ఈ ఎన్నికలలో నల్గొండ,వరంగల్,ఖమ్మం నియోజక వర్గంలో ఓటును ఆయుధంగా చేసుకుని రెడ్ల పాలనకు బహుజనులంతా ఏకమై వారికి చరమగీతం పాడాలంటే ప్రస్తుతం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల ఓటు బీసీలకే వేయాలని ఆయన పిలుపునిచ్చారు.గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్ మాట్లాడుతూ అగ్రకుల అభ్యర్థుల నోట్లను ఉపాధ్యాయ సమాజం తిరస్కరించి బీసీ అభ్యర్థులకు ఓట్లు వేయాలని,తద్వారా బీసీల రాజకీయ అధికారానికి పునాదులు పడి 2028లో తెలంగాణ రాష్ట్రంలో బీసీ రాజ్యం సిద్ధిస్తుందన్నారు .బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర చట్ట సభలలో 5 శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి 43 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, 17 మంది పార్లమెంట్ సభ్యులలో 10 ఎంపీలు ఉన్నారని,మళ్లీ తెలంగాణలో రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన అభ్యర్థులను గెలిపించడం ద్వారా బీసీలు తమకు తామే రాజకీయ సమాధి చేసుకుంటారనే విషయాన్ని బీసీలు గ్రహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గం నుండి ఉపాధ్యాయ అభ్యర్థిగా బరిలో ఉన్న సుందర్ రాజ్ యాదవ్ గెలుపు ఇప్పటికే ఖాయమైందని,ఇక మెజార్టీనే మిగిలి ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ ఎన్నికలలో బీసీల రాజకీయ చైతన్యాన్ని, ఐక్యతను చూపెట్టి బీసీల తడాఖాను రుచి చూపించాలని ఆయన పిలుపునిచ్చారు.బిసిల గెలుపుతో రాష్ట్ర రాజకీయాల చిత్రపటమే మారిపోనుందని, బీసీల గెలుపు రాజకీయాలకు మలుపు అన్నారు.బీసీలు గెలువడం ద్వారా బీసీల ఆత్మగౌరవం పెరుగుతుందన్నారు. బీసీలలోని ప్రతి ఒక్క వ్యక్తి తాము గెలిచినట్లుగా భావించి అఖండ మెజార్టీతో బీసీ అభ్యర్థులను గెలిపించి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల వాదాన్ని నిలబెట్టాలని ఆయన బీసీలకు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్రంలో రెడ్ల పాలనకు చరమగీతం పాడాలంటే ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే బీసీలు వేదికగా చేసుకోవాలని,ఈ ఎన్నికలలో అగ్రకులాలకు బీసీలు తమ ఓట్లు నిరాకరించడం ద్వారా వారిని ఓడించి,బీసీలను గెలుపించి బీసీలు రాజకీయ అధికారం కైవసం చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి,మేర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ల సంపత్ కుమార్,బీసీ సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎదునూరి రాజమౌళి, ముదురాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్,పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్య,కుమ్మరి సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు కందికొండ వేణుగోపాల్,గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనగాని శ్రీనివాస్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్ గౌడ్,బీసీ విద్యార్థి సంఘం కేయూ ఇంచార్జి అరేగంటి నాగరాజు,బీసీ యువజన సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఏరుకొండ పవన్ కుమార్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు డాక్టర్ ఒడితల రాము,పంజాల మధు,పులి మోహన్, భీమన్న,గణేష్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం






-ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 24(తరంగాలు):**
ఎస్సీ వర్గీకరణలో జరిగిన లోపాలు , చేయాల్సిన సవరణల మీద చర్చించేందుకు ఎమ్మార్పీఎస్ మరియు అన్ని అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాద్ లోని డ్రీమ్ ల్యాండ్ గార్డెన్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా వెంకటేష్ నేత, డా. పృథ్వి రాజ్ యాదవ్, సయ్యద్ ఇస్మాయిల్, హెూలియ దాసరి వెంకటేష్ , జానకి రామయ్య చౌదరి, వేల్పుల సూరన్న గార్లు పాల్గొన్నారు.ఎస్సీ వర్గీకరణలో అందరికి న్యాయం జరిగేలా , మాదిగలకు రావాల్సిన తగిన వాటా సాధించుకునేల భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించడం మీద ఈ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చ జరుగుతుంది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అద్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అధ్యక్షత వహిస్తున్నారు.ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్





జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి మాదిగ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు టీవీ నరసింహ మాదిగ స్వాగత ఉపన్యాసం చేశారు. హైదరాబాద్ జిల్లా నేతలు ఇటుక శ్రీ కిషన్ , డప్పు మల్లిఖార్జున్ , రవి, అరుణ్, ఇంకా మరికొందరు సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సమావేశ నిర్వహణలో పాలుపంచుకున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సమావేశం వివరాలను యాదాద్రి భువనగిరి జిల్లా యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ పత్రికలకు విడుదల చేశారు.

## కూతురు వివాహానికి ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ ను ఆహ్వానించిన గోసంగి పరమేష్ మాదిగ



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 24(తరంగాలు):**
హైదరాబాద్ మహానగరంలో డ్రీమ్ ల్యాండ్ గార్డెన్ లో జరుగుతున్న ఎమ్మార్పియస్ ,యం యస్ పీ అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగకి యం యస్ పీ జిల్లా నాయకులు గోసంగి పరమేష్ మాదిగ కూతురు వివాహానికి ఆహ్వానిస్తూ వివాహ పత్రికను యం యస్ పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,యం యస్ పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, యం యస్ పీ జిల్లా నాయకులు భూడిద జానీ మాదిగ, గట్టు రాములు మాదిగల సమక్షంలో అందజేయడం జరిగింది.

## సర్వేలో పాల్గొన్న వారికి పారితోషికం వెంటనే చెల్లించాలి



**కేసముద్రం, ఫిబ్రవరి 24, (తరంగాలు)**
2024 నవంబర్ నెలలో జరిగిన సమగ్ర కుటుంబ సర్వేలో విధులు నిర్వహించిన ఎన్యూమరేటర్లకు మరియు డేటా ఎంట్రీ చేసిన ఆపరేటర్లకు ఇవ్వవలసిన పారితోషికం వెంటనే ఇవ్వాలని కేసముద్రం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జె. క్రాంతి, కి ఉద్యోగులు మరియు ఆపరేటర్లు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధులు నిర్వహించి మూడు నెలలు గడిచినా ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదని,సంబంధిత అధికారులు వెంటనే చొరవ తీసుకుని విధులు నిర్వహించిన ఉద్యోగులందరికీ మరియు డేటా ఎంట్రీ చేసిన ఆపరేటర్లందరికీ డబ్బులు వెంటనే ఇప్పించాలని మనవి చేశారు.ఈ కార్యక్రమంలో షేక్ ఖాదర్, వెన్ను బిక్షపతి, పత్తిపాక ఉపేందర్, వి. వెంకటరమణ, చీర మురళి, బండారు స్వాతి, నేలకొండ నాగవాణి, బానోత్ దేవుసింగ్, ఏ .ప్రణీత, ఎస్. అనిత, నేరెళ్ల పద్మ, జి. రేవంత్, జి .రాజు, జి. జస్వంత్, షేక్ అజిత్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిన 50 ఏళ్ల బీసీల కళ



**నెక్కొండ,ఫిబ్రవరి 24, ( తరంగాలు):**
కాంగ్రెస్ ప్రభుత్వంలో 50 ఏళ్ల బీసీల కళ నెరవేరిందని నెక్కొండ మండలం మైనార్టీ నాయకుడు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 ఏళ్ల బీసీ సంఘాల పోరాట ఫలితంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాహుల్ గాంధీ వాగ్దానం మేరకు కుల గణన ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కులాలకు సమన్యాయం జరగాలని ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ,ఓసి కులాల జనాభాను ప్రజల ముందు ఉంచితే కాంగ్రెస్ పార్టీ 50 సంవత్సరంలో ఎవరు చేయని సాహసాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,చేస్తే ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీపై దృశప్రచారం చేస్తుందన్నారు.భారతదేశ ప్రధాని బిసి భారతదేశంలో అనేక రాష్ట్రాలలో బీసీ ముఖ్యమంత్రి లు ఉన్నారు. ఎవరు చేయని సాహసాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేసింది. పొగడకపోగా బీసీ ప్రజలకు అన్యాయం చేసే పని ప్రతిపక్షాలు ఏ ఒక్కరు చేయకూడదని నెక్కొండ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు అన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేసిన అజీజ్ బేగ్



**కేసముద్రం,ఫిబ్రవరి 24, (తరంగాలు)**
ప్రభుత్వ జూనియర్ కళాశాల కేసముద్రం ప్రిన్సిపాల్ ఎం అజీజ్ బేగ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేసముద్రం స్టేషన్,కేసముద్రం విలేజ్,ఇంటికన్నె,ఉప్పరపల్లి లలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.కేసముద్రం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని,ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల కేసముద్రంలోని విద్యా వనరులను వినియోగించుకొని ఉన్నత స్థానాలకు అధిరోహించాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల కేసముద్రంలో పచ్చదనంతో నిండిన ఆహ్లాదకరమైన వాతావరణంలో సమగ్ర మౌలిక వసతులు కల్పించి విద్యాభివృద్ధి కోసం విశేషంగా కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ ఎం అజీజ్ బేగ్ కృషిని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గుండమల్ల మధు,చంద్ర ప్రకాష్,రమేష్ బాబు,కృష్ణ ప్రసాద్,వీరన్న,సంతోష్ కుమార్,కొమ్మాలు,బాలకృష్ణ,రామ్ చందర్,సాంబరాజు, రాంప్రసాద్,సదాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**-వరంగల్,హన్మకొండ డీఈఓ ఆఫీసు ముందు పి.డి.ఎస్.యు. ధర్నా**
**-వరంగల్ డి.ఈ.ఓ.ఎం.జ్ఞానేశ్వర్ కు ప్రతిపత్రం అందజేత**





**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తుగా అడ్మిషన్లు,అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆలువాల నరేష్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం వరంగల్, హన్మకొండ డీఈవో ఆఫీసు ల ముందు పి.డి.ఎస్.యు .ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి,పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వరంగల్ డిఈఓ ఎం. జ్ఞానేశ్వర్,హన్మకొండ డిఇఓ ఆఫీసులో సూపరింటెండెంట్ కు ప్రతినిధి బృందంగా ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా బి. నరసింహారావు, అలువాల నరేష్ లు మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యాపార దృక్పథమే ధ్యేయంగా ప్రభుత్వా నిబంధనలను ఉల్లంఘించి ముందస్తు అడ్మిషన్లు,అధిక ఫీజుల వసుళ్లకు పాల్పడుతుంటే సంబంధిత అధికారులు,రాష్ట్ర ప్రభుత్వం అరికట్టకుండ ఉండటంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు?కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు ఒక స్కూల్ పేరిట పర్మిషన్ తీసుకొని,అదనపు బ్రాంచీలు, అదనపు సెక్షన్లను ఏర్పాటు చేసుకొని,వాటికి టెక్నో,ఈ-టెక్నో, మెడిసిన్,ఐఐటి ఫౌండేషన్ అంటూ తోక పేర్లు పెట్టుకొని విద్యార్థులను,తల్లిదండ్రులను మోసం చేస్తూ,నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం అరికట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు.ఇప్పటికైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు,రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ముందస్తు అడ్మిషన్ల కు,అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్న విద్యాసంస్థలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర నాయకులు కావ్య,జిల్లా నాయకులు వినయ్, అజహారుద్దీన్, గణేష్, ప్రదీప్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానాలలో సమస్యలను పరిష్కరించండి

**-మహమ్మద్ రియాజ్ విజ్ఞప్తి**
**-ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్కు విన్నపం**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 24(తరంగాలు):**
భద్రాద్రి జిల్లా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు స్థానిక బర్లిఫిట్ ఏరియాలో ఉన్న బస్తి దవాఖానకు డాక్టర్ లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే వైద్యుడిని నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజర్ మహమ్మద్ రియాజ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ కు మొహమ్మద్ రియాజ్ పలు సమస్యలపై వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ బర్లిఫిట్ బస్తి దవాఖానకు గత కొద్ది రోజులుగా వైద్యుడు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని అధికారులు గమనించి వైద్యుడిని తక్షణమే నియమించే విధంగా చూడాలని పేర్కొన్నారు. భద్రాద్రి జిల్లా ప్రధాన ఆస్పత్రిలో ఇన్ వర్డ్ అధికారి ఆలస్యంగా రావడం జరుగుతుందని సమయం 11 గంటల దాటిన అధికారి రాకపోవడం వల్ల దరఖాస్తుదారులు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సమాచార హక్కు చట్టం-2005 అమలు కావడం లేదని సమాచార హక్కు బోర్డులో అధికారి పేర్లు కూడా సరిగ్గా లేకపోవడం ఆశ్చర్యానికే గురిచేస్తుందన్నారు. సూపర్డెంట్ కార్యాలయంలో ఫోన్ ఎప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజల సమస్యలపై అధికారులు సకాలంలో స్పందించి పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ముఖ్యమైన సమస్యలను సకాలంలో పరిష్కరించకుంటే నిరసన కార్యక్రమాలు చేపడతామని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు మహమ్మద్ రియాజ్ తెలిపారు.

# ప్రమాదంలో భారత రాజ్యాంగం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 24 (తరంగాలు)**
కేంద్రంలోని బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ కూటమి అనుసరిస్తున్న ఏకపక్ష విధానాలతో భారత రాజ్యాంగం దాని ఉనికి ప్రమాదం ఏర్పడుతుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. మండలంలోని గోవిందాపురం గ్రామంలో ఏర్పాటుచేసిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో ప్రజల ప్రాథమిక కనీస హక్కులు అందకుండా కాలం చెల్లిన మన ధర్మాన్ని రాజ్యాంగంగా తీసుకురానున్నారని అన్నారు.బడుగు బలహీన వర్గాలకు, దళితులు, గిరిజనులకు, బీద ప్రజానీకానికి హక్కులను అవకాశాలను కల్పిస్తున్న రాజ్యాంగాన్ని రకరకాల రూపాలలో నిర్వీర్యం చేస్తూ నేటి కేంద్ర ప్రభుత్వ పరిపాలన సాగుతుందని అన్నారు.లౌకిక,ప్రజాస్వామ్య, విలువలు ధ్వంసం అవుతున్నాయని హిందూ సివిల్ కోడ్ ప్రజల మధ్య విభజన రేఖకి గీచి కలిసున్నా వారి మధ్య అనుమానాలు అపోలో రేకెత్తిస్తున్నారని అన్నారు. సర్వ మతాలు సమానమని చట్టాలు సవరిస్తూ హిందూ రాజ్యం కోసం ఆయన ఆరోపించారు. మరోవైపు ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ బహుళ జాతి కంపెనీల లాభాలను పెంచడానికి దేశ సర్వ సహజ సంపదలను దోచిపెడుతున్నారని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న పిసా చట్టాలను ఉల్లంఘిస్తూ 1/70చట్టాన్ని లెక్కలేకుండా అటవీ ప్రాంతంలో జరుగుతున్న విధ్వంసాన్ని అడ్డుకోవాలని అన్నారు. పేదరికం,నిరుద్యోగం ఆకలి చావులు, వలసలు,పెరుగుతున్న నేపథ్యంలో వాటి రక్షణ కొరకు సమరశీల పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని అందుకు ప్రజలు సిద్ధం కావాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద చర్యలు ప్రజా వ్యతిరేక విధానాల పై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఫిబ్రవరి 28న అఖిలభారత సదస్సు నిర్వహిస్తున్నామని అన్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఈ సదస్సుకు దేశం నలుమూలల నుంచి వేలాదిమంది హాజరుకానున్నారని చంద్రన్న తెలిపారు.ఫిబ్రవరి 10 నుంచి 25 వరకు గ్రామాలలో, పట్టణాలలో విస్తృత ప్రచారాన్ని సాగిస్తున్నామని చంద్రన్న తెలిపారు. కేసముద్రం సమ్యుక్త మండలాల కార్యదర్శి పైండ్ల యాకయ్య డివిజన్ నాయకులు కందాల రంగయ్య, నాయకులు కోట గంగరాజు తదితరులు ఈసమావేశంలోపాల్గొన్నారు.

# తెలంగాణ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం.





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 24 (తరంగాలు)**
మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని,నర్సంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో నిన్న నియెజకవర్గ మాజీ ఇంచార్జ్,పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యులు అడప నర్సింగరావు అధ్యక్షతన నియోజక వర్గ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ కన్వీనర్ మహబూబాబాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో అడప నర్సింగరావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కష్టపడి సభ్యత్వాలను చేసారని,వారినిఅభినందిస్తూ,శాలువలతో సన్మానించారు. రాష్ట్ర పార్టీ నిర్ణయం మెరకు రాబోయే పార్టీ సంస్థాగత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ పాల్గొని గ్రామ,మండల కమిటీలను ,నియెజక సమన్వయ కమిటీలు ఎర్పాటు చెసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యులు సూర్యప్రకాష్ రావు,మండల అధ్యక్షులు కోక్కు జంపయ్య,కోత్త సురేశ్, అల్లాడి వెంకటనారాయణ నాయకులు ఎండి జానిమియా,నాయని కుమారస్వామి, దేవేందర్రావు,మండల సదానందం,తోటవెంకన్న,అన్నం ప్రకాష్, శ్రీనివాస చారి, తిరుపతి, ఎండి.బషీర్, అజేయందర్ ,కోలిపాక పర్వతాలు,మడిపెల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రతి మహిళ ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి.

**వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన**
**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ ప్రతినిధి ,24 ఫిబ్రవరి, తరంగాలు :**
ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అందుకు తప్పనిసరిగా,బాధ్యతగా డబ్బును పొదుపు చేసి ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.ఆర్బీఐ వారి వారోత్సవాల్లో భాగంగా ఆర్థిక క్రమశిక్షణ వారోత్సవాలను నిర్వస్తున్నారు.ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వారోత్సవాల పోస్టర్లను కలెక్టర్ అధికారులతో కలిసి విడుదల చేశారు.ఈ వారోత్సవాలు ఈ నెల 24 నుంచి 28 వరకు మహిళలకు ఆర్థిక అక్షరాస్యత, మహిళా శ్రేయస్సు కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆర్థిక క్రమశిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆర్థిక క్రమశిక్షణ పాటించడం ప్రథమ బాధ్యతగా గుర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ హావేలి రాజు, తదితరులు పాల్గొన్నారు

# ముదిగొండ నూతన నాయబ్ తహశీల్దార్ గా లక్ష్మి



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 24(తరంగాలు) ఖమ్మం :**
ముదిగొండ మండల నూతన డిప్యూటీ తహసీల్దార్‌గా కె లక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో సింగరేణి తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ గా విధులు నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తమను కలవవచ్చు అని సూచించారు.అలాగే మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ.. రెవెన్యూ పరమైన సమస్యలతో పాటు ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## మాజీ మంత్రి ఎర్రబెల్లిని కలిసిన బిఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట పట్టణ నూతన కమిటీ



**వర్ధన్నపేట,24ఫిబ్రవరి, తరంగాలు :**
నూతనంగా ఎన్నికైన వర్ధన్నపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ కమిటీ సభ్యులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కలిశారు.ఇటీవల వర్ధన్నపేట పట్టణ కమిటీని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులు సోమవారం దయాకర్ రావును మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి,మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ దేవస్థానం చైర్మన్ సిలువేరు కుమారస్వామి యాదవ్,సీనియర్ నాయకులు తుమ్మల యాకయ్య,మాజీ కౌన్సిలర్ బానోతు అనిత శ్రీను, నాయకులు పిట్టల రాజు,నూతన కమిటీ పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్,ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్,ఉపాధ్యక్షులు భూక్య రామన్న,కందుగుల నరసయ్య,కోశాధికారి ఎండి సోహెల్,యూత్ అధ్యక్షులు తిరుపతి సురేష్,మాజీ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్,భూక్య గోర, ఎండీ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలపై రైతులకు అవగాహన

**విద్యుత్ అధికారుల ఆధ్వర్యంలో పొలంబాట**



**నెక్కొండ,ఫిబ్రవరి 24,( తరంగాలు):**
నెక్కొండ మండలంలో నర్సంపేట డివిజన్,నెక్కొండ సెక్షన్ లోని తోపనపల్లి,గోట్లకొండ గ్రామాలలో విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఈ,ఏఈ మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలపై భద్రతా జాగ్రత్తలను రైతులకు అవగాహన పెంపొందించడానికి విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కరెంటు సరఫరా,వోల్టేజ్,వ్యవసాయ మోటార్లకు సంబంధించిన విషయాల పై ఆవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.
రైతులు స్విచ్ బోర్డు /మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించాలని , ప్రమాదాల భారీ పడకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.
జీరో విద్యుత్ ప్రమాదాల కార్యక్రమం" కూడా చేపట్టడం జరిగిందని ఇందులో తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంచుతామన్నారు.ఎర్తింగ్ సరిగ్గా ఉండేటట్లు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రమాదబరితంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు.హార్వెస్టర్ల వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలతో పాటు ఎక్కడైతే లైన్లు తక్కువ ఎత్తులో ఉన్న వాటి స్థానాలలో 9.1 మీటర్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు . తద్వారా ఎత్తు పెరిగి ప్రమాదాలను నివారించగలుతామని చెప్పారు.రైతులకు మరింత మెరుగైన నాణ్యమైన సేవలు అందించడానికి సంస్థ కట్టుబడి ఉన్నదని,ఎల్లప్పుడూ వినియోగదారునికి అత్యుత్తమ సేవలు అందించడానికి కంకణ బద్ధులై పనిచేస్తున్నామని తెలిపారు.

## శైవ క్షేత్రాలకు ఆర్టీసి ప్రత్యేక బస్సులు



**నల్లగొండ ప్రతినిధి, 24ఫిబ్రవరి, తరంగాలు :**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం నల్గొండ రీజియన్ లోని అన్ని డిపోల నుండి శైవ క్షేత్రాలకు 70 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఉమ్మడి నల్గొండ రీజినల్ మేనేజర్ కే.జాని రెడ్డి తెలిపారు.ఈ నెల 25 నుండి 27 వరకు భక్తుల రద్దీని బట్టి బస్సులు నడపబడుతాయన్నారు. ఈ ప్రత్యేక బస్సులలో మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కలదన్నారు.

# మిర్చి కి 25 వేల మద్దతు ధర ఇవ్వాలి





**-బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్**

**కేసముద్రం,ఫిబ్రవరి 24, (తరంగాలు)**
ముఖ్యమంత్రి ఢిల్లీ పోతారో... ప్రధాని మోదీ కాళ్లు పట్టుకుంటారో... ఏం చేస్తారో మాకు సంబంధం లేదు.కానీ కచ్చితంగా రూ. 25 వేల మద్దతు ధర సాధించాల్సిందే అని బి.ఆర్.ఎస్ మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ లో కూడా మిర్చి ధరలు తగ్గగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి లొల్లి లొల్లి చేశారని, ఇక్కడ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం ఒక మాట కూడా మాట్లాడడం లేదని విమర్శించారు. సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత కేసముద్రం మిర్చి యార్డును సందర్శించారు. కష్టాలను,ఇబ్బందులు,మిర్చి ధరల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అక్కడే మాట్లాడుతూ...ధరలు తగ్గి రాష్ట్రవ్యాప్తంగా మిర్చి రైతులంతా ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.గతేడాది క్వింటాలు మిర్చి ధర రూ.25 వేలు ఉండగా..అది ఈ సారి రూ. 11 వేలకు పడిపోయిందని తెలిపారు.రైతులకు గిట్టుబాటు కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.ఒక ఎకరా మిర్చి పంట సాగు చేయడానికి రూ. 2-3 లక్షలు ఖర్చవుతుందని తెలిపారు.ప్రభుత్వం తక్షణమే గిట్టుబాటు ధరను కల్పించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మిర్చితో పాటు కూడా పసుపు కూడా గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు.కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని చెప్పడానికి సీఎం రేవంత్ రెడ్డి రైతులకు నీళ్లు ఇవ్వడం లేదని,దాంతో మహబూబాబాద్ ప్రాంతంలో 3 లక్షల ఎకరాలు ఎండిపోయాయని చెప్పారు.ఈ ఏడాది నీళ్లు విడుదల చేయాల్సిందేనని,లేదంటే రైతుల తరపున తాము పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి దయాకరరావు, సత్యవతి రాథోడ్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్,మాజీ ఎంపీ కవిత, పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహ్మద్,ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్,మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సువాసిని దుర్గేష్,మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్,మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి,టౌన్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి,మోడం రవీందర్ గౌడ్,ఊకోంటీ యాకోబ్ రెడ్డి, గణపురం రమేష్,సట్ల వెంకన్న, కొమ్ము రాహుల్, వీరస్వామి, రంజిత్, యాకరాజ్యం, తరాల సంపత్,ముత్యాల శివకుమార్,మోడం రాజు, అన్నెపాక వెంకన్న,బానోత్ వెంకన్న,తారా సింగ్, పాయిరాల శరత్ యాదవ్, దండు శీను,బుర్ర కుమారస్వామి,వంగాల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చిత్రపటాన్ని అవమానించిన కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

**-బిఎస్పీ,ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కార్యదర్శి పై ఫిర్యాదు**




**పాలేరు ఆర్సీ.పిబ్రవరి 24.(తరంగాలు)**
పాలేరు నియోజకవర్గం లోని తిరుమలాయపాలెం మండలంలో అజ్మీరాతండా గ్రామ పంచాయితి కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని కింద పడేసిన పంచాయితి కార్యదర్శి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బిఎస్పీ,ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీడీఓ సిలార్ సాహెబ్,తహసిల్దార్ పివి.రామకృష్ణ కి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బిఎస్పీ జిల్లా నాయకులు కొమ్ము ఫూలే,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పగిడిపల్లి బాబు ,మాట్లాడుతూ అట్టడుగు,అణగారిన ప్రజలను వెలుగులోకి తీసుకుని వచ్చి, పీడిత తాడిత వర్గాల కోసం అంబేద్కర్ ను అవమానించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అనేక మంది విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాలలో రిజర్వేషన్ ఫలాలను పొందుతున్నారని గుర్తు చేశారు.ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛా,సమానత్వం,ప్రాథమిక హక్కులను కలిగించిన త్యాగశీలి అంబేద్కర్ చిత్రపటాన్ని ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ క్రింద పడేయడం అమానుషమని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్యదర్శిని విధుల నుండి తొలగించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనియెడల కార్యదర్శి పై,కార్యదర్శికి వత్తాసు పలుకుతున్న అధికారుల పై ఎస్సి,ఎస్టీ కమీషన్, మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు.

# స్కావెంజర్ల వేతనాలు చెల్లించాలి

**-ఏఐటియూసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు**



**నెక్కొండ,ఫిబ్రవరి 24, ( తరంగాలు):నెక్కొండ**
ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే పరిశుభ్రతకు మారుపేరైనటువంటి స్కావెంజర్ల వేతనాలను వెంటనే అందించాలని వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో డిఆర్వో విజయలక్ష్మికి ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి స్కావెంజర్ల క్రమబద్ధీకరణ అయి జీవితాలు చక్కబడతాయి అనుకుంటే ప్రభుత్వం నుండి కేటాయించినటువంటి కనీస వేతనం జూన్ నుండి ఇంతవరకు ఇవ్వకుండా స్కావెంజర్ల జీవితాలతో ఆటలాడుతుందని తక్షణమే 2024 జూన్ నుండి నేటి వరకు బిల్లులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అంతేకాకుండా కనీస వేతన సవరణ చట్టం ప్రకారం నెలకు 26000 ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.రాబోయే కాలంలో స్కావెంజర్లకు ప్రభుత్వం కేటాయించినటువంటి వేతనాన్ని తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజనం పథకం కింద పనిచేసే కొన్ని పాఠశాలలను సీఎం బ్రేక్ ఫాస్ట్ క్రింద ఎంపిక చేసుకొని నాటినుండి నేటి వరకు మధ్యాహ్న భోజన కార్మికులకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని రాగి జావా క్రింద నెలకు 2000 ఇస్తామని ఇంతవరకు ప్రభుత్వం మంజూరు చేయలేదని దుర్భరమైన జీవితంలో గడుపుతున్నటువంటి స్కావెంజర్లు మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని వారి సమస్యల పరిష్కారం చేసేందుకు వారి నెలసరి వేతనాలను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మియాపురం గోవర్ధన చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు బొట్ల శ్రీనివాస్,స్కావెంజర్స్ ఎండి సైదాబీ రామారావు,ఎండి పాషా,ఎండి సుభాన,విజయ, మేకల కవిత,సూరయ్య,వినోద్, పద్మ, సునీత,విజయ,సిహెచ్ రమ, ధోనికెల లక్ష్మి,శ్వేత,బట్టు స్వరూప,పుష్పమ్మ, తదితరులు ఉన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన పర్వతాల శివాలయం








**పర్వతగిరి (ఫిబ్రవరి 24)తరంగాలు:** వరంగల్ జిల్లా పర్వతగిరి గ్రామంలోని చారిత్రక పర్వతాల శివాలయం తృతీయ వార్షిక బ్రహ్మోత్సవంలో భాగంగా మహ శివరాత్రి వేడుకలు రెండు రోజుల పాటు ఘనంగా జరుగనున్నాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శివరాత్రి సందర్భంగా ఆలయంలో జరిగే కార్యక్రమాల వివరాలను ఆలయ కమిటీ సభ్యులు వివరించారు. మొదటిరోజు అనగా 25వ తేదీన ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై గణపతి పూజ, హెూమాలు, ధ్వజారోహణం,సాయంత్రం మహా లింగార్చన,ధూప దీప నైవేద్యాలతో మొదటిరోజు పూర్తవుతుందని, శివరాత్రి పర్వదినం రోజున ఉదయం 5-30 గంటల నుండి అభిషేకాలు, అర్చనలు, సాయంత్రం శివ కళ్యాణం,సాంస్కృతిక కార్యక్రమాలు, లింగోద్భవ కాలంలో మహా రుద్రాభిషేకం పూజతో శివరాత్రి ఉత్సవాలు జరుగుతాయని కమిటీ సభ్యులు వివరించారు. ఈ వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలను పొందాలన్నారు.

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సందర్శన**

శివరాత్రి పండుగను పురస్కరించుకొని ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్ల గురించి మాజీ మంత్రి దయాకర్ రావు ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులతో సమావేశమై చర్చించారు. భక్తుల రక్షణ కొరకు తీసుకోవలసిన చర్యలను గురించి పోలీస్ శాఖ అధికారులతో,కరెంటు శాఖ అధికారులతో మాట్లాడి,ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని అధికారులకు, ఆలయ కమిటీకి సూచించారు.


# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

-ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి.

-పీఓలు,ఏపీఓల శిక్షణ తరగతుల్లో కలెక్టర్





**వరంగల్ ప్రతినిధి , 24 ఫిబ్రవరి, తరంగాలు :** వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి వరంగల్- ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ, సూక్ష్మ పరిశీలకుల రెండవ శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు,ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26వ తేదీన ఉదయం ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరిచూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పి.ఓలదే అని అన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డిఆర్ఓ విజయలక్ష్మి,, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, ట్రైనింగ్ నోడల్ అధికారి బాలకృష్ణ, సూపరిండెంట్ రంజిత్, ఎన్నికల శిక్షకులు,పిఓలు ఓపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్బంగా కొరవి కి ప్రత్యేక బస్సులు

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24, (తరంగాలు) :** మహాశివరాత్రి పండుగ రోజున శ్రీ కురవి వీరభద్ర స్వామి జాతర సందర్భంగా మహబూబాబాద్ డిపో నుండి ప్రత్యేక బస్సులను కురవికి నడపడం జరుగుతుందని డిపో మేనేజర్ ఎం శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. బుధవారం ఉదయం 5:00 గంటల నుండి ప్రత్యేక బస్సులను గురువారం వరకు నడుపుతున్నామని , ఇట్టి ప్రత్యేక బస్సులలో మహబూబాబాద్ నుండి కురవికి పెద్దలకు టికెట్టు ధర 30 రూపాయలుగా, పిల్లలకు 20 రూపాయలుగా నిర్ణయించడం జరిగింది అన్నారు.ఈ ప్రత్యేక బస్సులు మహబూబాబాద్ బస్ స్టేషన్ నుండి తొర్రూర్ బస్టాండు ప్రాంతం, నుండి మరియు రైల్వే స్టేషన్ ప్రాంతం నుండి కురవి గేట్ ప్రాంతం నుండి నడపబడునని, మరిపెడ బంగ్లా నుండి కూడా కురవి జాతరకు రెండు ప్రత్యేక బస్సులను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.బంగ్లా నుండి కూరవికి పెద్దలకు 40 రూపాయలు, పిల్లలకు 30 రూపాయలు టికెట్టు. ఇవే కాకుండా ఖమ్మం ,సూర్యాపేట రూట్ నందు నడుచు ప్రతి పల్లె వెలుగు బస్సు కూడా కురవి జాతర ప్రయాణికులను ఎక్కించుకొని నడపబడునని డిపో మేనేజర్ ఎం శివప్రసాద్ తెలియజేశారు. ఇట్టి సదవకాశాన్ని ప్రజలు ప్రయాణికులు వినియోగించుకుని కురవి శ్రీ వీరభద్ర స్వామి ఆశీస్సులు పొంది డిపో అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు.

# భట్టి పీఏ మృతికి ఎంపీ రఘురాం రెడ్డి సంతాపం



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 24(తరంగాలు)** ఖమ్మం : ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వ్యక్తిగత సహాయకుడు (పీఏ) శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందడం పట్ల ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కరుణగిరి సమీపంలోని స్వగృహంలో ఉంచిన శ్రీనివాస్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు.శ్రీనివాస్ ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో




**నెక్కొండ,ఫిబ్రవరి, 24( తరంగాలు):** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను నర్సంపేట ఆర్డీవో ఉమారాణి పరిశీలించారు. సోమవారం నెక్కొండ మండల కేంద్రంలోని హైస్కూల్ లో ఎమ్మెల్సీ పోలింగ్ బూత్ ను నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి పరిశీలించారు.ఈనెల 27న నిర్వహించే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన వివరాలు నెక్కొండ తహసీల్దార్ రాజ్ కుమార్, ఆర్ ఐ నరేందర్, ల ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎన్నికల రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం-2005 సొసైటీ డైరీ ఆవిష్కరించిన వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి



**వరంగల్ / ఫిబ్రవరి 24 తరంగాలు:** ప్రతి పౌరులు సహ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అమీర్ ఖాన్ ఆధ్వర్యంలో సొసైటీ డైరీ వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ:ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, సహా చట్టం ప్రభుత్వ పనితీరులో పారదర్శకతనూ, జవాబుదారీతనాన్నీ ప్రోత్సహించి అవినీతి రహిత సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సహ చట్టాలను తెలుసుకోవడం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో వారికి కావాల్సిన సమాచారాన్ని నేరుగా దరఖాస్తుదారులే పొందవచ్చుని, సమాచారం పొందడం రాజ్యాంగపరమైన హక్కు అని అన్నారు. సమాచార హక్కు రక్షణ చట్టం-2005 సొసైటీ ఆధ్వర్యంలో ఎన్నో అవగాహన కార్యక్రమాలు, మరియు సామాన్య ప్రజలకు సహ చట్టాలపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో వారికి కావాల్సిన సమాచారాన్ని అందించడంలో ముఖ్య పాత్రను పోషిస్తున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజంలో అవినీతి నిర్మూలనలో భాగస్వాములై నిరంతరం కృషి చేస్తున్న సహ చట్టం సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అమీర్ ఖాన్, హనుమకొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ యహి యా జాబురి, హనుమకొండ జిల్లా మీడియా కన్వీనర్ హలీం షరీఫ్, వరంగల్ జిల్లా లీగల్ అడ్వైజర్ షేక్ కమాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జున అవార్డు గ్రహీత దీప్తి జీవంజి కి సన్మాన కార్యక్రమం





**పర్వతగిరి, (ఫిబ్రవరి 24)తరంగాలు:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడలోని ఆర్డిఎఫ్ వనితా అచ్యుతా పాయి విద్యాలయ జూనియర్ కళాశాలలో మంగళవారం రోజున అర్జున అవార్డు గ్రహీత దీప్తి జీవంజి కి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు శ్రీమతి సీతక్క సమక్షంలో అభినందన,సన్మాన కార్యక్రమం ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట అతిథులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, వరంగల్ ఎంపీ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,మాజీ మేయర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ,తెలంగాణ అగ్రికల్చరల్ కమిటీ సభ్యులు భవాని రెడ్డి, వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ హాజరుకానున్నారని, మండలంలోని పుర ప్రముఖులు, విద్యావేత్తలు,తల్లిదండ్రులు, విద్యావంతులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా కోరారు.




మంగళవారం 25,ఫిబ్రవరి 2025

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463




# కోర మీసాలతో హరిహరవీరమల్లు..

**-కలర్‌ఫుల్‌గా పవన్ కల్యాణ్, నిధి అగర్వాల్ కొల్లగొట్టినాదిరో లిరికల్ సాంగ్**

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం హరిహరవీరమల్లు . జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం రెండు పార్టులుగా వస్తుంది. హరిహరవీరమల్లు పార్ట్-1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక్కో పాటను విడుదల చేస్తూ అభిమానుల్లో జోష్ నింపుతున్నారు. ఇప్పటికే ఫస్ట్ సింగిల్ వినాలి.. వీరమల్లు మాట వినాలి ఫుల్ లిరికల్ వీడియో సాంగ్ లాంచ్ చేయగా మంచి స్పందన వస్తోంది. ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ కొల్లగొట్టినాదిరో లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. నిధి అగర్వాల్, పవన్ కల్యాణ్, అనసూయ క్రేజీ కాంబోలో కంపోజ్ చేసిన ఈ పాట సినిమాకే హైలెట్‌గా నిలుస్తుందని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. చంద్రబోస్ రాసిన ఈ పాటను ఎంఎం కీరవాణి కంపోజిషన్‌లో మంగ్లీ, రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల పాడారు. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ యాక్టర్, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని ఏఎం రత్నం సమర్పణలో మేఘ సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ దయాకర్‌రావు నిర్మిస్తున్నారు

# వారే నా బెస్ట్ హీరోయిన్స్ :సమంత



ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో బెస్ట్ హీరోయిన్ ఎవరో సమంత తెలిపారు. పార్వతీ తిరువోతు (ఉల్లొళుక్కు), సాయి పల్లవి (అమరన్), నజ్రియా (సూక్ష్మదర్శిని), అలియా భట్ (జిగ్రా), అనన్య పాండే (సీటీఆర్ఎల్), దివ్య ప్రభ (ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్). వీరంతా రాక్‌స్టార్స్. ఇంకెవరినైనా మర్చిపోయి ఉంటే మరో వీడియో చేసి చెబుతా అని సరదాగా సంభాషించారు. "నెగెటివ్ ఆలోచనలను అధిగమించడానికి ప్రత్యేకంగా చేసేదేమీ లేదని, రెగ్యులర్‌గా చేసే మెడిటేషన్ తదితర వాటి వల్ల నెగెటివిటీ దూరం అవుతుందనుకుంటున్నా" అని తెలిపారు. ఇటీవల కొన్ని రోజులు ఫోన్‌కు దూరంగా ఉన్నా. మొబైల్ లేకపోవడంతో మరో ప్రపంచంలో ఉన్నట్టు అనిపించింది. దానికి ఎంతగా అడిక్ట్ అయ్యామో అర్థమైంది" అని సమంత అన్నారు. ప్రస్తుతం సమంత 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్'లో నటిస్తున్నారు. 'తుంబాడ్' ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకత్వం వహిస్తున్నారు. తన నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్‌లో 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని గత సంవత్సరం ప్రకటించారు. ఇప్పటిదాకా దానిపై మరో అప్‌డేట్ రాలేదు.



# ఇలాంటి అవకాశాలు ఒక్కసారే వస్తాయి

## - తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా ఒకానొక సమయంలో టాలీవుడ్‌ను ఏలింది. వరుసగా సినిమాలు చేసి మంచి క్రేజ్ తెచ్చుకుంది ఈ అమ్మడు. తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. శ్రీ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది.. హ్యాపీడేస్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో బిజీగా మారిపోయింది. తమన్నా ప్రస్తుతం తెలుగులో సినిమాలు తగ్గించింది. హిందీ మీద ఎక్కువ ఫోకస్ పెట్టింది ఈ చిన్నది. తెలుగులో చివరిగా చిరంజీవి హీరోగా నటించిన భోళాశంకర్ సినిమాలో చేసింది. ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇదిలా ఉంటే తమన్నా త్వరలోనే పెళ్లి పీటలెక్కనుందని వార్తలు వినిపిస్తున్నాయి. బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో రిలేషన్ లో ఉంది ఈ బ్యూటీ. ఇటీవల స్పెషల్ సాంగ్స్ లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుందో. రీసెంట్ గా విడుదలైన 'స్త్రీ 2' చిత్రంలో తమన్నా స్పెషల్ సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఓ వైపు సినిమాలు ,ఆరో వైపు స్పెషల్ సాంగ్స్ చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. ప్రస్తుతం తెలుగులో ఓదెల అనే సినిమా చేస్తుంది. తాజాగా తమన్నా చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. జీవితంలో ఒక్కసారే ఇలాంటి సినిమాల్లో నటించే అవకాశం వస్తుంది. కాశీలో ఈ చిత్రం ప్రారంభించిన నాటి నుంచి ఇందులో మ్యాజిక్ ఉందనే భావన కలిగింది. మేము ఏదైతే మ్యాజిక్ ఫీలయ్యామో ఆడియన్స్ కూడా అదే ఫీలవుతారని ఆశిస్తున్నా అని తమన్నా తెలిపింది.



# రాజాసాబ్‌లో నా పాత్ర ఎంతో స్పెషల్

**ప్రభాష్‌కు నేను పెద్ద ఫ్యాన్ : మాళవిక మోహనన్**

కొత్త పరిశ్రమ, కొత్త భాష అనగానే కాస్త కంగారు పడ్డా. అయితే.. నిదానంగా అలవాటు పడ్డా. కొత్త నగరంలో కొత్త సంస్కృతిని ఆకళింపు చేసుకున్నా. ముఖ్యంగా తెలుగు భాషపై ఇష్టం, ఆసక్తి రెండూ పెరిగాయి. ఆ పదాలు పలికే విధానం, శబ్దం నాకు నచ్చాయి.' అంటున్నది కేరళ కుట్టి మాళవిక మోహనన్. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్ 'ది రాజాసాబ్' గురించి ఆమె మాట్లాడింది. అందులో తన పాత్ర గురించీ, అనుభవాల గురించి ఆసక్తికరంగా వెల్లడించింది. "ది రాజాసాబ్' హారర్ కామెడీ మూవీ. ఇప్పటివరకూ నేను చేయని జోనర్. చాలా సినిమాల్లో హీరో పాత్ర ఎదిగే కొద్దీ స్త్రీ పాత్ర తగ్గిపోతూవుంటుంది. కానీ 'ది రాజాసాబ్'లో అలాకాదు. ఇందులో ఆద్యంతం నా పాత్ర బలమైనదే. అద్భుతమైన సన్నివేశాల్లో నటించాను. 'బాహుబలి' నుంచి ప్రభాస్‌కి నేను పెద్ద ఫ్యాన్. ఆయనతో కలిసి పనిచేయాలని కలలు కన్నా. సెట్‌లో ఆయన్ను చూసి ఆశ్చర్యపోయా. అంతపెద్ద స్టార్ చాలా నార్మల్‌గా ఉంటారు. సపోర్టివ్ కూడా. ఆయన ఉన్న ప్రదేశాన్నంతా కంఫర్టబుల్‌గా మార్చేస్తారు. మనతో సరదాగా గడుపుతారు. సెట్‌లో ఉన్న టీమ్ మొత్తానికీ మంచి ఫుడ్‌ని పంపిస్తారు. దగ్గరుండి బిర్యాని తినిపిస్తారు.. కామెడీ టైమింగ్‌తో నవ్విస్తారు. నిజంగా ప్రభాస్ చాలా స్వీట్.' అంటూ తెగ పొగిడేసింది మాళవిక మోహనన్.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com